# శుభోదయం
ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!
WWW.SUBHODAYAMDAILY.COM
అమరావతి, హైదరాబాద్: సంపుటి : 01, సంచిక : 175, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) సోమవారం - 02 - సెప్టెంబర్ - 2024


## ఎవరూ సెలవు పెట్టొద్దు.. అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం




హైదరాబాద్: తెలంగాణలో భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాలతో జనం ఇబ్బందిపడుతున్న నేపథ్యంలో సెలవులు పెట్టొద్దంటూ అధికారులను ఆదేశించారు. అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని, వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. వరదల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలలో అలర్ట్ గా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజలకు అవసరమైన సూచనలు చేయాలన్నారు.

## తెలంగాణ సర్పంచ్ ఎన్నికల తేదీ ఖరారు !




హైదరాబాద్: తెలంగాణ పంచాయతీ ఎన్నికల తేదీ ఖరారు అయినట్లే కనిపిస్తోంది. ఈ ఎన్నికలపై తాజాగా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి కీలక ప్రకటన చేశారు. తెలంగాణ ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేసిన తర్వాతనే పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి తెలియజేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో పార్థసారథి సమావేశం అయ్యారు. నోటిఫికేషన్ వచ్చే వరకు ఓటర్ల నమోదు కొనసాగుతుందని, ఈనెల 6వ తేదీన ముసాయిదా జాబితాను రిలీజ్ చేస్తామని తెలియజేశారు. కుల గణన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని, బీసీ రిజర్వేషన్లను 42%కి పెంచాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

## శ్రీవారి భక్తులకు గుడ్‌న్యూస్: నేటి నుంచి..




తిరుపతి: తిరుమలలో భక్తుల రద్దీలో మార్పు లేదు. తాకిడి కొనసాగుతోంది. శుక్రవారం నాడు 65,080 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 27,394 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.80 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 17 కంపార్టుమెంట్లల్లో భక్తులు వేచి ఉన్నారు. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వ దర్శనానికి 10 నుంచి 12 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లల్లో ఉన్న వారికి మిగతా..2లో

ఆదివారం మున్నేరువాగు వరదలో మునిగిన ఖమ్మం జిల్లా కేంద్రం సమీపంలోని పెద్దతండా ప్రాంతం



మహబూబాబాద్ జిల్లా కేసముద్రం-ఇంటికన్నె మధ్య వరద ఉధృతికి కంకర, మట్టి కొట్టుకుపోయి వేలాడుతున్న పట్టా



# వర్షం.. విలయం

- భారీ వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా 18 మంది మృతి
- పదుల సంఖ్యలో గల్లంతు
- పొంగిపొర్లుతున్న చెరువులు, వాగులు..
- జలాశయాల్లోకి చేరుతున్న నీరు
- ప్రధాన రహదారులపై వరదలతో స్తంభించిన ప్రజారవాణా
- అప్రమత్తమైన ప్రభుత్వం.. సహాయక చర్యలు ముమ్మరం.. రంగంలోకి ఎన్డీఆర్ఎఫ్
- పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న సీఎం రేవంత్, మంత్రులు
- భారీ వర్షాలపై కేంద్రం ఆరా..
- సచివాలయంలో ప్రత్యేక కంట్రోల్‌రూం ఏర్పాటు
- మరో రెండు రోజులు భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరిక

**రాత్రీ పగలూ ఎడతెరిపి లేకుండా ఒకటే వాన.. ఆకాశానికి చిల్లుపడిందా అన్నట్టు కుండపోత.. అడుగు బయటపెట్టలేకుండా ఎటు చూసినా నీళ్లే.. లోతట్టు ప్రాంతాల ప్రజలకు మిగిలింది కన్నీళ్లే. వాగులు, వంకలు ఉప్పొంగుతూ, చెరువులు అలుగుపారుతూ.. ఊర్లు, రోడ్లను ముంచేస్తూ అతలాకుతలం చేస్తున్నాయి. వరద దాటే ప్రయత్నం చేసిన ఎన్నో ప్రాణాలను మింగేస్తున్నాయి. ఇది మరో రెండు రోజులూ కొనసాగుతుందని, మరింతగా వర్షాలు పడతాయని వాతావరణశాఖ చేసిన హెచ్చరికలు ఆందోళన రేపుతున్నాయి.**

హైదరాబాద్: భారీ వర్షాలు రాష్ట్రాన్ని ముంచెత్తాయి. రెండు రోజులుగా కురుస్తున్న వానల తీవ్రత శనివారం రాత్రి నుంచి మరింత పెరిగింది. ఆదివారం మధ్యాహ్నం వరకు ఆగకుండా కురిసింది. దీనితో జనజీవనం అతలాకుతలమైంది. వరద పోటెత్తి, రహదారులు కోతకు గురై రాకపోకలు స్తంభించాయి. రైలు మార్గాలు దెబ్బతినడంతో రైళ్ల రాకపోకలూ నిలిచిపోయాయి. చెరువులు, కుంటలు నిండి అలుగెత్తాయి. వాగులు, వంకలు పోటెత్తాయి. దీనితో పదులకొద్దీ గ్రామా లు జలదిగ్బంధం అయ్యాయి. పలుచోట్ల వరద ఉధృతికి వాహనాలు కొట్టుకుపోయాయి. మరోవైపు ఎడతెరిపిలేని వర్షాలపై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వర్షాలు, సహాయక చర్యలు, ముందు జాగ్రత్తల గురించి దిశానిర్దేశం చేశారు. వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు ఎన్డీఆర్ ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి.

సచివాలయంలో ప్రత్యేక కంట్రోల్‌రూమ్

భారీ వర్షాల నేపథ్యంలో సచివాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. విపత్తుల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో 040-23454088 నంబర్ ద్వారా.. వర్షాలు, వరదల పరిస్థితిపై కలెక్టర్లతో సంప్రదిస్తూ.. అవసరమైన సహాయ సహకారాలు, సూచనలను అందిస్తారని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

రికార్డు స్థాయిలో వర్షపాతం..

రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలు సరికొత్త రికార్డును నమో దు చేశాయి. శనివారం ఉదయం నుంచి ఆదివారం ఉదయం వరకు రాష్ట్రవ్యాప్తంగా 9.87 సెంటీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. ఒక్కరోజే ఇంత భారీగా వానలు కురవడం గత పదేళ్లలో ఇదే తొలిసారి అని వాతావరణ శాఖ అధికారులు చెప్తున్నారు. నైరుతి రుతుపవనాల సీజన్‌లో సెప్టెంబర్ 1 నాటికి 58.15 సెంటీమీటర్ల సాధారణ వర్షపాతంనమోదుకావాల్సి ఉండగా.. ఈసారి 76.19 సెంటీమీటర్లు కురిసింది. ఇది సాధారణం కంటే 31శాతం అధికం కావడం గమనార్హం. మొత్తం సీజన్‌లో నమోదవాల్సిన వర్షపాతం.. మరో నెల రోజులు ఉండగానే కురిసింది.

మరో రెండు రోజులు భారీ వర్షాలు

రాష్ట్రంలో మరో రెండు రోజులు మోస్తరు నుంచి భారీ వర్షా లు, కొన్నిచోట్ల అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. సోమవారం అతి భారీ వర్షాలు కురుస్తాయంటూ.. ఆదిలాబాద్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, యాదాద్రి భువనగిరి, మిగతా..2లో

## భారీ వర్షాల ఎఫెక్ట్ : హైదరాబాద్ జిల్లాలో సోమవారం స్కూళ్లకు సెలవులు!



హైదరాబాద్ : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారడంతో హైదరాబాద్‌లో శుక్రవారం రాత్రి నుంచి భారీ వర్షం కురుస్తోంది. రానున్న 24 గంటల్లో తెలంగాణ రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. వర్షాలు, వరదల పరిస్థితిని అంచనా వేసి జిల్లాల పరిధిలో స్కూళ్లకు సెలవు ప్రకటించే విషయంలో కలెక్టర్లదే తుది నిర్ణయమని చీఫ్ సెక్రటరీ శాంతికుమారి ఆదేశాలు జారీ చేశారు. సీఎస్ ఆదేశాల మేరకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ సోమవారం స్కూళ్లకు సెలవు దినంగా నిర్ణయించారు. మిగతా..2లో

## రాహుల్ గాంధీ అమెరికా పర్యటనలో తెలంగాణ టెకీలకు ప్రాధాన్యత



హైదరాబాద్: ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ తన ప్రథమ విదేశీ పర్యటనకు అమెరికాను ఎంచుకోగా అందులో తెలంగాణ ప్రవాసీయులకు పెద్దపీట వేయనున్నారు. రాహుల్ గాంధీ అమెరికా పర్యటనపై గత కొంత కాలంగా జరుగుతున్న కసరత్తు ఎట్టకేలకు శుక్రవారం తుది రూపు దిద్దుకుంది. పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణ, కర్ణాటకతో పాటు ఎన్నికలు సమీపిస్తున్న మహారాష్ట్ర, మిగతా..2లో

# ఇదే రోజు భీకర యుద్ధం ....ఆరంభం...
# మూడో ప్రపంచ యుద్ధమే వస్తే.. మనమెటు?

### 85 ఏళ్ల క్రితం 1939లో ఇదే రోజు రెండవ ప్రపంచ యుద్ధం

న్యూఢిల్లీ : సరిగ్గా 85 ఏళ్ల క్రితం 1939లో ఇదే రోజు రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది. పోలాండ్ మీద నాజీ జర్మనీ సేనలు దాడి ఆరంభించాయి. ఈ దాడిని ఖండిస్తూ సెప్టెంబరు 3న యుకె, ఫ్రాన్స్ జర్మనీపై యుద్ధం ప్రకటించడంతో భీకర యుద్ధం ఆరంభమైంది. ఇది మొత్తం ప్రపంచాన్ని రెండు కూటములుగా విడదీసింది. 1945 వరకు సాగిన ఈ యుద్ధంలో 6 కోట్ల మంది చనిపోయారు. చివరకు హిట్లర్ ఆత్మహత్య చేసుకోవడంతో జర్మనీ తాను దురాక్రమణ చేసిన భూభాగాలను వదులుకోవటం ద్వారా 1945 మే 8న తన ఓటమిని అంగీకరించింది. అయితే, ఈ యుద్ధంలో జర్మనీ పక్షాన ఉన్న మరో ప్రధాన




భాగస్వామి అయిన జపాన్ తీవ్రస్థాయిలో ప్రతిఘటించటంతో హిట్లర్ వ్యతిరేక కూటమి నుంచి అమెరికా రంగంలోకి దిగి.. ఆగస్టు 6 న హిరోషిమా, ఆగస్టు 9న నాగసాకి నగరాలపై రెండు అణు బాంబులు వేసింది. దీంతో సెప్టెంబరు 2న జపాన్ చేతులెత్తే యటంతో రెండవ ప్రపంచ యుద్ధం ముగిసింది. ఈ ప్రపంచ యుద్ధం నేర్పిన గుణపాఠాలను గుర్తించిన ఐరాస భవిష్యత్తులో

**ఇప్పటికే మన పొరుగుదేశాలు మనకు దూరంగా జరిగిపోగా, మరో పెద్ద మిత్రదేశమైన బంగ్లాదేశ్‌లో జరిగిన పరిణామాల తర్వాత మన విదేశాంగ విధానంపై పరిమితంగానైనా ప్రశ్నలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో మన కేంద్రపాలకులు దూకుడుతో కూడిన ఒంటెత్తుపోకడలకు పోతే, రాబోయే భవిష్యత్తులో దేశం ప్రమాదంలో పడే అవకాశం ఉంది. కనుక..**

## నిందితులను కాపాడే శక్తి ఎవరు?




విజయవాడ :కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజ్‌లో అమ్మాయిల హాస్టల్ బాత్రూంలో సీక్రెట్ కెమెరాలు ఉండడం ఇప్పుడు సంచలనంగా మారింది. ఈ ఘటన కు పాల్పడిన వారిపై కఠిన శిక్ష విధించాలని విద్యార్థి సంఘాలు ,తల్లిదండ్రులు ,విద్యార్థులు డిమాండ్ చేస్తూ..ఆందోళన చేపట్టారు. విద్యార్థి సంఘాల ఆందోళనలతో కాలేజీలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొండడంతో కాలేజీకి మిగతా..2లో









## తెలంగాణ- కర్ణాటక రాష్ట్రాల రాకపోకలు బంద్ !




హైదరాబాద్: : తెలంగాణ- కర్ణాటక రాష్ట్రాల రాకపోకలు బంద్ అయ్యాయి. వికారాబాద్ జిల్లా తాండూర్ పరిసర ప్రాంతాల్లో విపరీతంగా వర్షాలు పడుతున్నాయి. ఈ తరుణంలోనే తెలంగాణ - కర్ణాటక సరిహద్దులో భారీగా నీటి ప్రవాహం కొనసాగుతోంది. దీంతో కర్ణాటక - తెలంగాణకు రాకపోకలు బంద్ అయ్యాయి. తాండూర్ నియోజకవర్గం లోని కొత్లాపూర్ వాగు ప్రవాహంతో.. కర్ణాటక - తెలంగాణ రాకపోకలు పూర్తిగా బంద్ అయ్యాయి. ఈ మేరకు పోలీసులు.. కర్ణాటక - తెలంగాణకు రాకపోకలు క్లోజ్ చేశారు.

## కాగితం రహిత దిశగా ఏపీ అసెంబ్లీ

### బడ్జెట్ సహా సభ్యుల ప్రశ్నలన్నీ డిజిటల్ రూపంలోనేత్వరలో నేషనల్ ఇ-విధాన్‌తో అనుసంధానం




అమరావతి: రాష్ట్ర బడ్జెట్.. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు లేవనెత్తే ప్రశ్నలు.. ప్రభుత్వం నుంచి వారికి పంపే సమాధానాలు.. సమావేశాల సమయంలో సభ ఎజెండా, సభా కమిటీల రిపోర్టులు.. ఇలా అన్నీ కాగిత రహితంగా డిజిటల్ రూపంలోకి తీసుకొచ్చే దిశగా ఏపీ అసెంబ్లీ అడుగులు వేస్తోంది. ఇందుకోసం కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహించే నెవా (నేషనల్ ఇ-విధాన్ అప్లికేషన్)లో రాష్ట్ర అసెంబ్లీ భాగస్వామి కాబోతోంది. దీనికి సంబంధించి త్వరలో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకోనున్నారు. ఇప్పటికే గుజరాత్, అస్సాం, మణిపూర్, ఒడిశా, పంజాబ్, తమిళనాడు తదితర రాష్ట్రాల అసెంబ్లీలు డిజిటల్ వ్యవహారాలకు సిద్ధమయ్యాయి. ఇటీవలే ఒడిశాలో ఆ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌ను డిజిటల్ విధానంలో ప్రవేశపెట్టింది. జాతీయ సమాచార కేంద్రం (ఎన్ఐసీ) మిగతా..2లో

# శ్రీవారి భక్తులకు గుడ్‌న్యూస్: నేటి నుంచి..

శ్రీవారి సేవకులు మంచినీరు, పాలు, అల్పాహారాన్ని అందించారు. అక్టోబర్ 4 నుంచి 12వ తేదీ వరకు తిరుమలలో నవహ్నిక సాలకట్ల బ్రహ్మోత్సవాలను వైభవంగా జరుగనున్నాయి. అక్టోబర్ 3వ తేదీ సాయంత్రం అంకురార్పణతో ఈ ఉత్సవాలు ప్రారంభమౌతాయి. బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజు ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 7 గంటల నుంచి 9 గంటల వరకు వాహన సేవలు ఉంటాయి. 4వ తేదీన సాయంత్రం 5:45 నుంచి 6 గంటల వరకు వేదమంత్రోచ్చారణల మధ్య ధ్వజారోహణం చేస్తారు శ్రీవారి అర్చకులు. రాత్రి 9 గంటలకు శ్రీమలయప్ప స్వామివారిని పెద శేష వాహనంపై ఊరేగిస్తారు. 5న ఉదయం 8 గంటలకు చిన్న శేష వాహనం, మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు స్నపనం, రాత్రి 7 గంటలకు హంస వాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలను దృష్టిలో పెట్టుకుని నెల రోజుల పాటు మూసివున్న శ్రీవారి ఆలయ పుష్కరిణిని నేటి నుంచి పునరుద్ధరించనున్నారు టీటీడీ అధికారులు. భక్తుల కోసం అందుబాటులోకి తీసుకుని రానున్నారు. ఇదివరకు నెలరోజుల పాటు దీన్ని మూసివుంచిన విషయం తెలిసిందే. ఆగస్టు 1 నుంచి 31వ తేదీ వరకు పుష్కరిణిని మూసి ఉంచారు. భక్తులు ఎవరికీ ప్రవేశం కల్పించలేదు. పుష్కరిణి హారతి కార్యక్రమాన్ని రద్దు చేశారు. ఈ నెల రోజుల పాటు వార్షిక నిర్వహణ పనులను చేపట్టారు. ఇందులో భాగంగా- పుష్కరిణిలోని పాత నీటిని తొలగించి, నీటి అడుగ భాగంలో పేరుకున్న ఇసుకను, పాచిని తొలగించారు. టీటీడీ వాటర్‌వర్క్స్ విభాగానికి చెందిన దాదాపు 100 మంది కార్మికులు రేయింబవళ్లు కష్టపడ్డారు. స్వామి పుష్కరిణి శుద్ధి కార్యక్రమాన్ని పూర్తి చేశారు. అంతేకాకుండా స్వామి పుష్కరిణి మెట్లకు బంగారు రంగు వేసి, శోభాయమానంగా తీర్చిదిద్దారు. దాదాపు కోటి లీటర్ల నీటితో స్వామి పుష్కరిణి నింపారు. మరమత్తు పనులు పూర్తిచేశారు. శనివారం నాటికి ఈ పనులన్నీ కూడా పూర్తి కావడంతో పుష్కరిణిని అందుబాటులోకి తీసుకుని రానున్నారు. భక్తులను పుష్కరిణిలోనికి అనుమతించనున్నారు. పుష్కరిణి హారతి కార్యక్రమాన్ని మళ్లీ చేపట్టనున్నారు.

# నిందితులను కాపాడే శక్తి ఎవరు?

యాజమాన్యం సెలవులు ప్రకటించింది. అయితే ఓ పక్క విద్యార్థులు ఆందోళనలు చేస్తుండగా..హిడెన్ కెమెరాలను అమర్చిన నిందితురాలిని రహస్యంగా పోలీసులు కాలేజీ నుండి ఇంటికి తరలించడం అనేక అనుమానాలకు దారితీస్తుంది.ఘటనకు సంబంధించి నిందితులను కాపాడే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందా..? హిడెన్ కెమెరాలను అమర్చిన నిందితురాలిని సేఫ్ జోన్ లో చేర్చరా..? ప్రభుత్వ ఆదేశాలతో పోలీసులు ఆమెను ఇంటికి చేర్చారా..?హాస్టల్ నుంచి ఏదో గొప్ప పని చేసినట్లు రాచ మర్యాదలతో కారులో ఆమెను ఎందుకు తరలించినట్లు..? ఇదంతా ప్రభుత్వ పెద్దల ప్రోత్సాహంతోనే జరిగిందా? ఇప్పుడు సోషల్ మీడియాలో ఇదే చర్చ జరుగుతోంది.ఇదే కాలేజీలో ఫైనలియర్ బిటెక్ చదువుతున్న ఓ విద్యార్థి బాత్‌రూమ్‌లలో కెమెరాలు పెట్టినట్టు విద్యార్థినులు ఆరోపిస్తున్నారు. అతనికి ఓ విద్యార్థిని సహకరించినట్టు , వాటిని ఆన్‌లైన్‌లో విక్రయించే ప్రయత్నం జరుగుతోందని స్టూడెంట్స్ అంటున్నారు. రహస్య చిత్రీకరణ చేసిన విద్యార్థి ఓ రాజకీయ పార్టీ నాయకుడి తనయుడు కావడంతో వారం రోజుల క్రితమే విషయం వెలుగు చూసినా యాజమాన్యం చూసిచూడనట్టు వదిలేసిందని విద్యార్థినులు ఆరోపిస్తున్నారు. ఇందుకు సంబంధించిన పలు స్క్రీన్ షాట్లు,విద్యార్థుల ఆందోళనలను ఎక్స్‌లో వైరల్‌గా మారాయి.ఇక 300 పైగా వీడియోలను చిత్రీకరించారని విద్యార్థినులు ఆరోపిస్తున్నారు.గర్ల్స్ హాస్టల్‌కు చెందిన ఒక విద్యార్థిని సహకారంతో బాయ్స్ హాస్టల్‌కు చెందిన కొంత మంది ఫైనలియర్ బిటెక్ విద్యార్థులు ఈ దారుణానికి పాల్పడినట్లుగా విద్యార్థినులు చెపుతున్నారు.ఈ ఘటన పై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నట్లు మంత్రి నారా లోకేష్ తెలిపారు. రహస్య కెమెరాల ఆరోపణలపై విచారణకు ఆదేశించినట్టు ప్రకటించారు.విచారణలో తప్పు చేశారని తేలితే దోషులు, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవన్నారు.

# భారీ వర్షాలకు 8 మంది మృతి

అమరావతి :రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై ఉదయం నుంచి నిరంతరం సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అన్ని కార్యక్రమాలు రద్దు చేసుకొని వర్షాల ప్రాంతాల్లో పరిస్థితులు, సహాయక చర్యలపై సమీక్షించారు. సీఎస్, డీజీపీ, మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలతో సాయంత్రం మరోసారి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సహాయక చర్యలకు జిల్లాకు రూ.3కోట్ల చొప్పున తక్షణ విడుదల చేయాలని ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా ఇప్పటి వరకు రాష్ట్రంలో 8 మంది మృతి చెందారని అధికారులు సీఎంకు వివరించారు. బాధిత కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున పరిహారం అందించాలని సీఎం ఆదేశించారు.ఆదివారం కూడా వర్షాలు ఉంటాయన్న సమాచారం నేపథ్యంలో ప్రతి ప్రభుత్వ విభాగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. శ్రీకాకుళం – విశాఖపట్నం మధ్య ఇవాళ రాత్రికి తుపాను తీరం దాటే అవకాశముందని అధికారులకు సీఎంకు వివరించారు. ఉత్తరాంధ్ర లోని 3 జిల్లాల్లో తీరం వెంట ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని సీఎం ఆదేశించారు. 3 జిల్లాల కలెక్టర్లు మరింత అప్రమత్తతో ఉండాలన్నారు. తుపాను తీరం దాటే సమయంలో 55 నుంచి 65 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని అధికారులు తెలిపారు.తీరం దాటే సమయంలో గాలులు వేగంపై స్పష్టమైన అంచనాలతో సన్నద్ధంగా ఉండాలన్నారు. ఇప్పుడు తుపాను ఎంత వేగంతో ప్రయాణిస్తుంది.. ఎటువైపు వెళుతోంది అనే విషయాన్ని విశ్లేషించి అందుకు అనుగుణంగా అధికారులు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. నష్టం జరిగిన తరువాత స్పందించడం కాదు.. నష్టం తగ్గించేలా అధికారుల పనితీరు ఉండాలని స్పష్టంచేశారు.

### రాహుల్ గాంధీ అమెరికా పర్యటనలో

# తెలంగాణ టెకీలకు ప్రాధాన్యత

మొదటి పేజి తరువాయి

హర్యానా రాష్ట్రాల రాజకీయ సమీకరణలను దృష్టిలో ఉంచుకుని దీన్ని ఖరారు చేశారు. అమెరికాలో తెలుగు ప్రవాసీయులు పెద్ద సంఖ్యలో నివసించే డల్లాస్‌లో ఆయన బహిరంగ సభ ఏర్పాటు చేయాలని నిర్వాహకులు నిర్ణయించారు. పార్టీ ప్రవాసీ విభాగమైన ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 8 నుండి మూడు రోజుల పాటు అమెరికాలో పర్యటించనున్న ఆయన 8న డల్లాస్‌లో బహిరంగ సభలో మాట్లాడుతారు. ఆ తర్వాత వాషింగ్టన్‌లో 9, 10 తేదీలలో వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారని నిర్వాహకులు వెల్లడించారు. తమ పార్టీ అధికారంలో ఉన్న హైదరాబాద్, బెంగళూరులతో పాటు మహారాష్ట్రలోని పుణె, ముంబయి, హర్యానలోని గురుగ్రామ్ సాంకేతిక నగరాల అభివృద్ధి దృష్ట్యా విభిన్న వర్గాల నుండి వ్యక్తమవుతున్న ఆసక్తి వలన తాము అనేక కార్యక్రమాలను రూపొందించినట్లుగా ఓవర్సీస్ కాంగ్రెస్ అధ్యక్షుడు, గాంధీ కుటుంబ సన్నిహితుడు శ్యాం పిట్రోడా శుక్రవారం ఎక్స్ వేదికగా వెల్లడించారు. టెక్సాస్ విశ్వవిద్యాలయంలో విద్యార్థులతో ముఖాముఖీతో పాటు ప్రవాసీయులతో సమావేశమవుతారని, విందు ఉంటుందని అన్నారు. అమెరికాలోని ఇతర నగరాలలో కూడా రాహుల్ గాంధీ సభలను ఏర్పాటు చేయాలనే తీవ్ర డిమాండ్ ఉన్నప్పటికీ సమయాభావం వలన డల్లాస్ నగరంలో మాత్రమే బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నట్లుగా, వాషింగ్టన్‌లో ఎంపిక చేసిన వారితో భేటీలు ఉంటాయని తెలంగాణ పీసీసీ ఎన్నారై అమెరికా సెల్ కన్వీనర్, ఖమ్మం జిల్లాకు చెందిన యెలంరెడ్డి నరేందర్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ డల్లాస్‌లో అడుగుపెట్టి తిరిగి వెళ్ళే వరకూ ప్రతి కార్యక్రమంలో తెలుగు ప్రవాసీయుల పాత్ర ఉంటుందని నరేందర్ వ్యాఖ్యానించారు. అమెరికాలో తెలంగాణ కాంగ్రెస్ పక్షాన ప్రదీప్ సామెల (వరంగల్), రాజేశ్వర్ గంగసాని (జనగాం) మధు ఇరుగురు (మిర్యాలగూడ) పోలీసు చంద్రశేఖర్ (మక్తల్) లు రాహుల్ గాంధీ పర్యటన ఏర్పాట్లను సమన్వయం చేస్తున్నట్లుగా నరేందర్ వెల్లడించారు. గత సంవత్సరం మే నెలలో రాహుల్ గాంధీ ఆరు రోజులు అమెరికాలో పర్యటించి వెళ్ళగా ఈసారి అమెరికాలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రానున్నారు.

# ఎవరూ సెలవు పెట్టొద్దు.. అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

మొదటి పేజి తరువాయి

అవసరమైతే జనాలను ఇతర ప్రాంతాలకు తరలించాలని చెప్పారు. ప్రాణ నష్టం నివారించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదురైతే ఫోన్ ద్వారా అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. అదేవిధంగా సహాయక చర్యల్లో పాల్గొనాలంటూ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితర ప్రజాప్రతినిధులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. వరదలతో ఇబ్బంది పడుతున్న వారిని ఆదుకోవాలంటూ కాంగ్రెస్ కార్యకర్తలకు రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

# కాగితం రహిత దిశగా ఏపీ అసెంబ్లీ

మొదటి పేజి తరువాయి

జాతీయ సమాచార కేంద్రం (ఎన్‌ఐసీ) ఈ విధానానికి సంబంధించిన సాంకేతిక వ్యవహారాలను పర్యవేక్షించనుంది. రాష్ట్రంలోనూ నెవాను అమల్లోకి తీసుకురావడంపై శుక్రవారం అసెంబ్లీ కమిటీ హాల్లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర అధ్యక్షతన పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఉమాంగ్ నరూల, అదనపు కార్యదర్శి డాక్టర్ సత్యప్రకాష్ 'నెవా'పై ప్రజంటేషన్ ఇచ్చారు. అంతకుముందు శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేనురాజును ఆయన కార్యాలయంలో కలిసి 'నెవా' గురించి వివరించారు. సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్‌ను కూడా కలిసి మాట్లాడారు. ఏపీ లెజిస్లేచర్ డిజిటలైజేషన్‌కు సంబంధించి డీపీఆర్ పూర్తయితే.. ఏపీ అసెంబ్లీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఏపీ ఐటీ, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మధ్య ఎంఓయూ చేసుకోవచ్చని తెలిపారు. డిజిటలైజేషన్‌కు రూ. 21 కోట్ల అంచనా వ్యయం అవుతుండగా, 'నెవా' కింద కేంద్రం అందులో 60 శాతం కేటాయిస్తుందని, మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుకోవాల్సి ఉంటుందని వివరించారు.

సభ్యుల హాజరు నుంచి ప్రసంగాల వరకు

సభలోకి సభ్యులు ప్రవేశించినప్పటి నుంచి లోపల వారు మాట్లాడే ప్రతి మాటా డిజిటలైజ్ చేసే విధానం 'నెవా'లో ఉంది. సభ్యుడు ఎంతసేపు సభలో ఉన్నారు? ఎంత సేపు మాట్లాడారు వంటివన్నీ రిజిస్టరవుతాయి. ప్రస్తుతం సభలో ప్రత్యేకంగా అసెంబ్లీ రిపోర్టర్లు కూర్చొని సభ్యుల ప్రసంగాలను నోట్ చేసుకొని, తర్వాత వాటిని రాసి నివేదికల రూపంలో భద్రపరుస్తున్నారు. కాగిత రహిత విధానంలో ఆ పరిస్థితి ఉండబోదు. ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు డిజిటలైజ్ అవుతుంది. అసెంబ్లీ కమిటీల నివేదికలను కూడా డిజిటల్‌గానే భద్రపరుస్తారు.

# ఇదే రోజు భీకర యుద్ధం ....ఆరంభం... మూడో ప్రపంచ యుద్ధమే వస్తే.. మనమెటు?

మొదటి పేజి తరువాయి

భవిష్యత్తులో ఇలాంటి యుద్ధాలు రాకుండా అగ్రరాజ్యాలైన యుఎస్, రష్యా, యుకె, ఫ్రాన్స్, చైనా సభ్యుల శాశ్వత సభ్యత్వంతో కూడిన 'భద్రతా మండలి'ని ఏర్పరచింది. ఆ తర్వాత కూడా 50 ఏళ్ల పాటు అమెరికా, సోవియట్ యూనియన్‌ల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగింది.రెండవ ప్రపంచం యుద్ధం ముగిసిన రెండేళ్లకు మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. అయితే, అప్పటికీ అమెరికా, సోవియట్ యూనియన్ దేశాల నాయకత్వంలో ప్రపంచమంతా రెండు వర్గాలుగా ప్రత్యక్షంగానో, పరోక్షంగానో చీలిపోయింది. భయంకరమైన ఆయుధ పోటీ కొనసాగింది. రెండు ప్రపంచ యుద్ధాల నుంచి ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోకుండా, ఆధిపత్యం కోసం రెండు అగ్ర రాజ్యాలూ.. భయంకరమైన అణ్వాయుధ క్షిపణి సైనిక సంపత్తి పెంపొందించుకునే పోటీలో పడిపోయాయి. ప్రపంచంలోని పేద, అప్పుడప్పుడే స్వాతంత్ర్యం పొందుతున్న దేశాలను అగ్రరాజ్యాలు తమ కూటమిలో చేరాల్సిందేనని ఒత్తిడి చేస్తున్న రోజుల్లో భారత ప్రథమ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ.. వినూత్నమైన నిర్ణయం దిశగా అడుగులేశారు. పోరాడి సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని సంరక్షించుకోవటానికి,తన ప్రజల సాంఘిక, ఆర్థికాభివృద్ధిని పెంపొందించటానికి శాంతి, పరస్పర సహకారం, సహజీవనం అవసరమని గుర్తించి అందుకు అలీన విధానమే ఏకైక ప్రత్యామ్నాయమని ప్రపంచదేశాల ముందు నిలబడి ధైర్యంగా ప్రకటించారు.అలీన విధానం అంటే తటస్థ విధానం కాదనీ, ఏ అగ్రరాజ్య సైనిక కూటమిలోనూ విలీనం కాకపోవడం మాత్రమేనని ఆయన ప్రపంచానికి వివరించారు. సైన్యాన్ని వినియోగించడానికి ఈ విధానం వ్యతిరేకం కాదనీ, కానీ, దేశ రక్షణకు మాత్రమే సైనిక వినియోగాన్ని పరిమితం చేయాలని ప్రతిపాదించారు. మరోలా చెప్పాలంటే%ో% స్వాతంత్ర్యం, సమానత్వం, పరస్పర ప్రయోజనాలు ప్రాతిపదికలుగా ఉన్న సైనిక కూటముల ఏర్పాటును, వాటిలో విలీనం కావడాన్ని వ్యతిరేకిస్తూ సాంఘిక, రాజకీయ, ఆర్థిక [illegible] రంగాల్లో పరస్పర సహకారానికి, అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చే రాజ్యాల స్వతంత్ర విధానమే అలీన విధానం. శాంతి, స్వాతంత్ర్యం, సమానత్వం, న్యాయం, సౌరభౌమత్వం, భద్రత, పరస్పర సహకారం, అభివృద్ధి ఈ విధానంలో నిక్షిప్తమై ఉన్న భావనలని ప్రపంచానికి వివరించారు. ఈ నాన్-అలైన్డ్ మూవ్‌మెంట్ రూపకల్పనలో నాటి యుగోస్లోవియా పాలకుడైన జోసెఫ్ టిటో, ఈజిప్టు అధ్యక్షుడైన అబ్దుల్ నాజర్, ఇండోనేషియా అధ్యక్షుడు సుకర్ణోను..పండిట్ జీ భాగస్వాములను చేశారు. నామ్?అనే పదాన్ని మొదటిసారిగా వి.కె.కృష్ణమీనన్ ఉపయోగించారు. 1955లో ఇండోనేషియాలోని బాండుంగ్ అనే నామ్? నగరంలో నిర్వహించిన సదస్సులో భారత ప్రధాని సూచన మేరకు నామ్‌ను అధికారికంగా ప్రకటించారు. ఈ సదస్సులో పైన పేర్కొన్న దేశాల పాలకులు పాల్గొన్నారు.ప్రతి మూడేండ్లకు ఒక్కసారి నిర్వహించాలని నిర్ణయించారు. నాటి నెహ్రూ చొరవతో 29 దేశాలతో ప్రారంభమైన అలీన కూటమిలో నేడు 120 దేశాలు సభ్యత్వం తీసుకున్నాయి. అలీన ఉద్యమం కొంత మేరకు తూర్పు, పశ్చిమ దేశాల సంఘర్షణలో ఉద్రిక్తతల సడలింపునకు, సయోధ్యతో కూడిన వాతావరణం నెలకొనడానికి తోడ్పడింది. అంతర్జాతీయ ఉద్రికతలను గణనీయంగా తగ్గించటంలో సఫలమైంది.ఇక వర్తమానానికి వస్తే.. మరో సారి ప్రపంచయుద్ధం తప్పదేమో అనే పరిస్థితులు కనిపిస్తున్నాయి. 2022 ఫిబ్రవరి 24న ఉక్రెయిన్ మీద రష్యా దాడితో మొదలైన యుద్ధం నేటికీ కొనసాగుతూనే ఉంది. అలాగే, నిరుటి అక్టోబర్ 7న హమాస్ గాజా దక్షిణ హద్దులో ఇజ్రాయెల్ సైనికుల రక్షణను దాటుకుని ఒక గ్రామం చేసిన దాడిలో కొందరిని చంపి మరికొందరు ఇజ్రాయెలీ పౌరులను ఎత్తుకుపోయారు. దీంతో ఇజ్రాయెల్ తమ పౌరుల విడుదల పేరుతోనూ, హమాస్‌ను నిర్మూలించే పేరుతోనూ గాజా పట్టీలో నరమేధం మొదలుపెట్టింది. దాదాపు యాభై వేల మంది అమాయక పాలస్తీనీయుల ప్రాణాలను బలిగొన్నది. పాలస్తీనా పౌరులను రక్షించడం కోసం ఏర్పడిన హమాస్ సంస్థను నిర్మూలించే పేరుతో ఇజ్రాయెల్ కొనసాగుతున్న ఈ యుద్ధ బీభత్స లక్ష్యం పాలస్తీనాను పూర్తిగా ఆక్రమించడమే అన్నట్లుగా సాగుతోంది. నెలలు గడిచేకొద్దీ లెబనాన్, ఇరాన్‌లు పాలస్తీనా పక్షాన చేరి ఇజ్రాయిల్‌పై దాడులు చేస్తున్నాయి. మొత్తంగా ఇదంతా మరోసారి ప్రపంచ యుద్ధానికి దారి తీస్తున్నట్లు కనిపిస్తున్నది. ఈ సమయంలో భారత్ వైఖరిపై అగ్రదేశాల దృష్టి పడింది.ఇప్పటికి ఏ అగ్రదేశం వైపు కూడా మొగ్గని విదేశాంగ విధానాన్ని భారత్ అనుసరిస్తూ వస్తోంది. అతిపెద్ద ప్రపంచ జనాభా, మార్కెట్ వంటి సానుకూల అంశాలను తెరమీద పెట్టి తెలివిగా, లౌక్యంగా పనులు పూర్తి చేసుకోగలుగుతోంది. అయితే, రాబోయే భవిష్యత్తులో అమెరికా-చైనాల పెత్తనం కింద భిన్న ధ్రువ ప్రపంచం ఏర్పడుతుందనే సూత్రీకరణలు వినిపిస్తున్నాయి. అది ప్రపంచంలో అస్థిరత, కలహాలను పెంచబోతోందనే భయాలూ ఉన్నాయి. అయితే, వీటిని నివారించే సామర్థ్యం ఐక్యరాజ్యసమితి, భద్రతా మండలి, ప్రపంచ వాణిజ్య సంస్థ వంటి అంతర్జాతీయ సంస్థలకు ఉన్నట్లు కనిపించటం లేదు. ఈ నేపథ్యంలో భారత్ లౌక్యం అన్ని సందర్భాలలో అక్కరకు రాకపోవచ్చు. ఇప్పటికే మన పొరుగుదేశాలు మనకు దూరంగా జరిగిపోగా, మరో పెద్ద మిత్రదేశమైన బంగ్లాదేశ్‌లో జరిగిన పరిణామాల తర్వాత మన విదేశాంగ విధానంపై పరిమితంగానైనా ప్రశ్నలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో మన కేంద్రపాలకులు దూకుడుతో కూడిన ఒంటెత్తుపోకడలకు పోతే, రాబోయే భవిష్యత్తులో దేశం ప్రమాదంలో పడే అవకాశం ఉంది. కనుక.. ఈ కీలక సమయంలో వర్తమాన పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటూనే, మరోసారి నెహ్రూ ప్రవచించిన విలువల ప్రాతిపదికన నూతన విదేశాంగ విధానాన్ని రూపొందించుకోవాల్సిన అవసరం కనిపిస్తోంది. రెండవ ప్రపంచయుద్ధం ప్రపంచ అనుభవాల దృష్ట్యా.. ప్రపంచపు అయిదవ ఆర్థిక శక్తిగా, అత్యధిక జనాభా ఉన్న దేశంగా తన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా విస్తరించుకోవటం మీద దృష్టి పెట్టాల్సి ఉంది.

# భారీ వర్షాల ఎఫెక్ట్ : హైదరాబాద్ జిల్లాలో సోమవారం స్కూళ్లకు సెలవులు!

మొదటి పేజి తరువాయి

రానున్న మూడు రోజుల పాటు తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. తెలంగాణతో పాటు ఏపీకి ఐఎండీ రెడ్, ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. హైదరాబాద్ నగరంలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. దీంతో నగరంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సోమవారం సెలవు ప్రకటించారు. రానున్న రెండ్రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రాష్ట్రంలో రెడ్ అలర్ట్ ప్రకటించారు. రాష్ట్రంలోని పది జిల్లాలకు ఐఎండీ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ, ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. హైదరాబాద్‌ను వాతావరణ శాఖ అప్రమత్తం చేసింది. నగరంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పింక్ అలర్ట్ జారీ చేశారు. అవసరమైతే కూడా బయటకు వెళ్లవద్దని ఐఎండీ హైదరాబాద్ వాసులకు సూచించింది. భారీ వర్ష సూచనతో నగరం అప్రమత్తమైంది. మూసీ పరివాహక ప్రాంతాలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. వరద ముంపు ప్రాంతాల్లో చర్యలు చేపట్టారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని సూచించారు. కాగా, అల్పపీడన ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారింది. మరికొన్ని గంటల్లో ఇది తీరం దాటనుంది. దీని ప్రభావంతో మరో మూడు రోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. పగటి పూట కూడా చీకటిగా ఉండడంతో ప్రజలు బయటకు వెళ్లేందుకు ఆసక్తి చూపలేదు. వర్షాల సమయంలో అధికారులు కూడా ప్రజలను బయటకు రావొద్దని సూచిస్తున్నారు.ఐఎండీ ఆగస్టు 31 నుండి సెప్టెంబర్ 3 వరకూ భారీ వర్షాలు కురియనున్న నేపథ్యంలో తెలంగాణకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. హైదరాబాద్‌లో శనివారం ఉదయం నుంచి వర్షం కురుస్తుంది. సెప్టెంబర్ 1న కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండతో సహ తెలంగాణలోని పలు జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల్, రాజన్న సిరిసిల్ల, నాగర్‌కర్నూల్ సహా జిల్లాల్లో సెప్టెంబరు 1న భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఛాన్స్ ఉందని ఐఎండీ తెలిపింది. సెప్టెంబర్ 2న ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్‌లలో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. సెప్టెంబరు 3న తెలంగాణ వ్యాప్తంగా గాలితో కూడిన వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది.

# వర్షం.. విలయం

మొదటి పేజి తరువాయి

వికారాబాద్, సంగా రెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. నిర్మల్, జగిత్యాల, కరీంనగర్, నల్లగొండ, సూర్యా పేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేట, రంగారెడ్డి, మెదక్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారా యణపేట్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయంటూ ఆరెంజ్ అలర్ట్ ఇచ్చింది. మిగతా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

తడిసి ముద్దయిన హైదరాబాద్

రెండు రోజులుగా కురుస్తున్న వానలతో హైదరాబాద్ మహానగరం తడిసి ముద్దయింది. శనివారం రాత్రి నుంచీ ఆదివారం మధ్యాహ్నం వరకు ఆగకుండా వర్షం కురుస్తూనే ఉంది. నాలాలలో వరద పెరిగి, డ్రైనేజీలు పొంగుతున్నాయి. దీనితో లోతట్టు ప్రాంతాల కాలనీలు, బస్తీలు జలమయం అయ్యాయి. హుస్సేన్‌సాగర్ నిండిపోవడంతో తూముల ద్వారా మూసీలోకి నీటి విడుదల చేస్తున్నారు. మూసీ పరివాహక ప్రాంతాలకు జీహెచ్‌ఎంసీ హైఅలర్ట్ ప్రకటించింది. దాదాపు 165 వాటర్ ల్యాగింగ్ ప్రాంతాల్లో పరిస్థితులు ప్రమాదకరంగా మారడంతో.. జీహెచ్‌ఎంసీ, హైడ్రా, వాటర్‌బోర్డుల ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్‌లు ఎప్పటికప్పుడు నీటిని తొలగించే పనుల్లో నిమగ్నమయ్యాయి.

## ఖమ్మం.. అల్లకల్లోలం

భారీ వర్షాల ధాటికి ఉమ్మడి ఖమ్మం జిల్లా అల్లకల్లోలమైంది. పాలేరు, మున్నేరు, వైరా, ఆకేరు, కట్టలేరు నదులు పోటెత్తాయి. చాలాచోట్ల రాకపోకలు స్తంభించాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు జిల్లావ్యాప్తంగా వర్షం పడటం, ఎగువన మహబూబాబాద్ జిల్లాలో అతి భారీ వర్షం కురవడంతో.. ఒక్కసారిగా మున్నేరు, ఆకేరు ఉగ్రరూపం దాల్చాయి. గత 20 ఏళ్లలో ఎన్నడూ లేనట్టుగా ఖమ్మం నగరానికి వరద పోటెత్తింది. 35 కాలనీలు నీటమునిగాయి. తమను కాపాడాలంటూ కాలనీలు, గ్రామాల వాసులు నేతలు, అధికారులకు ఫోన్లు చేశారు. ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఇంకా చాలా మంది తమ భవనాలపైకి ఎక్కి సాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఖమ్మం జిల్లావ్యాప్తంగా 39 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి.. 5వేల మంది వరద బాధితులను తరలించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క హైదరాబాద్ నుంచి జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించి వరదలను, సహాయక చర్యలను పరిశీలించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు కూడా పలుచోట్ల సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఇక భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. మణుగూరు పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. అనేక గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. పాల్వంచ మండలంలో సీతారామ ప్రధాన కెనాల్‌కు గండి పడింది. ములకలపల్లి మండలంలో సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువకు గండి పడింది.

## వరంగల్.. ఎటు చూసినా వరదే!

ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు జనజీవనాన్ని అతలాకుతలం చేశాయి. ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదవడంతో.. జలదిగ్బంధమైంది. మున్నేరు, ఆకేరు, పాలేరు, పాకాల, వట్టి, మసి వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. 56 చెరువులు తెగిపోయాయి. మహబూబాబాద్ రైల్వేస్టేషన్ సమీపంలో రైల్వేట్రాక్ కింద కట్ట కొట్టుకుపోయింది. దీనితో రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. నెల్లికుదురు మండలం రావిరాల, మరిపెడ మండలం తండా ధర్మారం గ్రామపంచాయతీ సీతారాం తండాలు నీటమునిగాయి. ఇళ్లపైకి ఎక్కిన గ్రామస్తులు.. 'ప్రాణాలు పోయేలా ఉన్నాయి. ఆదుకోండి' అంటూ అధికారులు, బంధువులకు ఫోన్లు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా వందల కొద్దీ పాత ఇళ్లు కూలిపోయాయి. వేములవాడ నుంచి భద్రాచలానికి 45 మంది ప్రయాణికులతో వెళ్తున్న బస్సు.. శనివారం రాత్రి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం వెంకటాపురం- తోపనపల్లి శివార్లలో వరదలో చిక్కుకుంది. ప్రయాణికులు వరద మధ్య బస్సులోనే రాత్రంతా బిక్కుబిక్కుమంటూ గడిపారు.

## ఉమ్మడి నల్లగొండ వాన బీభత్సం

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వర్షం బీభత్సం సృష్టించింది. నాగార్జునసాగర్ ఎడమ కాలువకు సూర్యాపేట జిల్లా కాగితరామచంద్రాపురం వద్ద, ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం నాయకన్‌గూడెం శివారు రంగులబ్రిడ్జి వద్ద గండ్లు పడ్డాయి. సూర్యాపేట మండలం పిల్లలమర్రి- పిన్నాయిపాలెం మధ్య మూసీ ఎడమ కాలువకు గండిపడింది. వేల ఎకరాలు నీట మునిగాయి. పలుగ్రామాల్లో ఇళ్లు కూలిపోయాయి.

పాలేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపైకి వరద చేరి రాకపోకలు నిలిచిపోయాయి. మఠంపల్లి మండలం చౌటపల్లిలో ఊరచెరువుకు, హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ చెరువు, మేళ్లచెరువులో నాగుల చెరువులు తెగిపోయాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో రామన్నపేట, చౌల్లరామారం, అడ్డగూడూరులలో చెట్లు విరిగిపడ్డాయి.

## ఉమ్మడి మెదక్ నిలిచిన రాకపోకలు

మెదక్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వానలు పడుతున్నాయి. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలో నారింజ వాగు ఉప్పొంగడంతో కర్ణాటక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మెదక్ జిల్లా నర్సాపూర్-హైదరాబాద్ రహదారిపై చెట్లు కూలిపడటంతో వాహనాలు నిలిచిపోయాయి. గుండువాగు, పెద్దవాగు, గంగమ్మ వాగులు పొంగిపొర్లుతుండటంతో రాకపోకలు నిలిచిపోయాయి. సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ పట్టణం జలదిగ్బంధమైంది.

## ఉమ్మడి రంగారెడ్డి దెబ్బతిన్న పంటలు

రంగారెడ్డి ఉమ్మడి జిల్లా పరిధిలో కాగ్నా, ఈసీ, మూసీ నదులకు వరద పోటెత్తింది. దీనితో హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ జంట జలాశయాల్లోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. జిల్లాలో టమాటా, ఆకుకూరల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వాగులు ఉప్పొంగడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. తాండూరు పరిధిలోని గౌతాపూర్ సబ్‌స్టేషన్‌లో వరద నీరు చేరడంతో.. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

## ఉమ్మడి ఆదిలాబాద్ నిండుకుండల్లా ప్రాజెక్టులు

ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో భారీ వరదలతో ప్రాజెక్టులు నిండు కుండల్లా మారాయి. కుమురం భీం, కడెం, వట్టివాగు, గడ్డెన్నవాగు, స్వర్ణ ప్రాజెక్టుల గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. జైనథ్ మండలం పెండల్‌వాడ, సాంగ్వి, ఆనంద్‌పూర్‌లలో పంటలు నీట మునిగాయి. బోథ్ మండలం పొచ్చెర జలపాతం ఉప్పొంగుతోంది. మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం నక్కలపల్లి వాగు అప్రోచ్ రోడ్డు కొట్టుకుపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

నిర్మల్ జిల్లా కేంద్రంలో సిద్దాపూర్ వాగు పొంగడంతో సిద్దాపూర్, కౌట్ల, ముజ్జిగి గ్రామాలకు రాకపోకలు నిలిచాయి. నిర్మల్ మండలం చిట్యాల వంతెనపై నుంచి ప్రయాణిస్తున్న వ్యాన్ అదుపు తప్పి వాగులో పడిపోయింది. వాహనంలోని వారికి ఈతరావడంతో ప్రాణాలతో బయటపడ్డారు.

## ఉమ్మడి కరీంనగర్ రోడ్లు జలమయం

కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో వర్షం దంచికొట్టింది. కలెక్టరేట్ ఆవరణలోని భారీ వృక్షం కూలిపడి, విద్యుత్ స్తంభం విరిగింది. వీణవంక, మామిడాలపల్లిలో వాగులు ఉప్పొంగి పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. సింగరేణిలోని ఓపెన్ కాస్టులలో బొగ్గు వెలికితీతకు ఆటంకం ఏర్పడింది. రాజన్న సిరిసిల్ల జిల్లా కథలాపూర్ మండలం ఇప్పపెల్లి- తాంధ్ర్యాల గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. జగిత్యాల జిల్లా కేంద్రంలోని గోవిందపల్లెలోని బ్రిడ్జిపై వరద నీరు చేరడంతో రాకపోకలు స్తంభించాయి. పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి బస్టాండ్, రంగంపల్లి, పెద్దకల్వల, సుల్తానాబాద్ బస్టాండ్, రామగుండం-మల్యాలపల్లి సమీపంలో రాజీవ్ రహదారి (ఎస్‌హెచ్-1)పై వరద నీరు చేరి.. రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

## ఉమ్మడి పాలమూరు దెబ్బతిన్న రోడ్లు

రెండు రోజులుగా కురుస్తున్న వానలు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లావ్యాప్తంగా బీభత్సం సృష్టించాయి. మహబూబ్‌నగర్ లోని పలు కాలనీలు జలమయం అయ్యాయి. జడ్చర్ల పట్టణంలోని యాసాయకుంట తెగి పలు కాలనీలు నీటమునిగాయి. పెద్దగుట్ట రోడ్డుపై కొండచరియలు విరిగిపడ్డాయి.

హైదరాబాద్- శ్రీశైలం రహదారిపై దోమలపెంట వద్ద కొండచరియలు విరిగిపడి.. వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. మిడ్జిల్ మండలం మున్ననూర్ వాగు వద్ద కేఎల్ఐ ప్రధాన కాల్వకు గండిపడి 167 జాతీయ రహదారిపై నీళ్లు చేరాయి. ఇదే రహదారిపై మహమ్మదాబాద్‌లో రెండు చోట్ల రోడ్డు కోతకు గురై రాకపోకలు నిలిచిపోయాయి.

ఉమ్మడి నిజామాబాద్ దంచికొట్టిన వాన

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా పరిధిలో వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. కామారెడ్డి జిల్లా పోచారం ప్రాజెక్టు నిండి అలుగు పోస్తోంది. మాచారెడ్డి, బీబీపేట, లింగంపేట, తాడ్వాయి మండలాల్లో వాగులు పొంగడంతో చాలా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పొలాలు నీట మునిగాయి. చెట్లు కూలిపడటంతో మెదక్-ఎల్లారెడ్డి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.

## వానలకు 18 ప్రాణాలు బలి

**వానలు, వరదల ధాటికి రాష్ట్రవ్యాప్తంగా 18 మంది మృతిచెందారు. పదుల సంఖ్యలో గల్లంతయ్యారు. వారి కోసం గాలింపు జరుగుతోంది.**

పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలంలో పవన్ నక్కల వాగులో కొట్టుకుపోయి మృతిచెందాడు. రామగిరి మండలం రాజాపూర్‌లో అంకరి రాజమ్మ (65) విద్యుత్ షాక్‌తో మృతిచెందింది. కమాన్‌పూర్ మండలం జూలపల్లిలో వ్యవసాయ కూలీ ఇలాసారం కిరణ్ (36)కు ఫిట్స్ వచ్చాయి. వర్షంతో ఆస్పత్రికి తీసుకెళ్లలేకపోవడంతో మృతి చెందాడు. నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలం ఎక్కమేడులో వర్షానికి పాత ఇల్లు పైకప్పు కూలి హన్మమ్మ (60), అంజులమ్మ (40) మృతిచెందారు. రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం దేవునిపల్లికి చెందిన ఎరుకలి శేఖర్ (35) పల్లం చెరువులో మునిగి కన్నుమూశాడు. ఇదే జిల్లాలోని ఫరూఖ్‌నగర్ మండలం లింగారెడ్డిగూడలో రైతు యాదయ్య (50) పశువుల కొట్టానికి విద్యుత్ సరఫరా కావడంతో షాక్ తగిలి మృతి చెందాడు. కుమ్రం భీం జిల్లా ఆసిఫాబాద్ మండలం బొందగూడకు చెందిన టేకం గణేశ్ (35) గ్రామశివార్లలో వాగుదాటుతూ కొట్టుకుపోయి మృతి చెందాడు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం గంగారం తండాకు చెందిన తండ్రీకూతుళ్లు నునావత్ మోతీలాల్, అశ్విని.. మహబూబాబాద్ జిల్లా పురుషోత్తమాయిగూడెం వద్ద వరద నీటిలో కొట్టుకుపోయి మృతి చెందారు. మధిర మండలం దెందుకూరులో గేదెలు కాసేందుకు వెళ్లిన పద్మావతి వరదలో కొట్టుకుపోయి మృతి చెందింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో వరద నీటిలో చిక్కుకుని ఓ యువకుడు మృతి చెందాడు. అశ్వాపురం మండలంలో తోగువాగు ఉప్పొంగడంతో ఇద్దరు పశువుల కాపర్లు కొట్టుకుపోయి మృతి చెందారు. వరంగల్ జిల్లా రాజీపేటలో చేపల వేటకు వెళ్లి గల్లంతైన రాములు (58) మృతిచెందాడు. ఇదే జిల్లా దుగ్గొండి మండలం మందపల్లిలో వృద్ధురాలు కొంద్ర సమ్మక్క (75) వరద నీటిలో పడిపోయి మృతి చెందింది. సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన నాగం రవికుమార్ వాగు దాటే క్రమంలో కారుతో సహా కొట్టుకుపోయి మరణించాడు. ఉత్తమ్ పద్మావతినగర్ వద్ద యారమాల వెంకటేశ్వర్లు అనే వ్యక్తి బైక్‌పై వరదను దాటుతూ ప్రమాదానికి గురై మరణించారు.

## గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం



కారంపూడి మండలం, (శుభోదయం న్యూస్): ఒప్పిచర్ల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం అంటున్న కూటమి ప్రభుత్వ గ్రామ సర్పంచ్ గంగణపల్లి పుష్పలత వెంకట శివరాం సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్న సర్పంచ్, అకాల వర్షాలు కారణంగా గ్రామం మధ్యలో ఉన్నటువంటి కాలువ ఉధ్రుతంగా ప్రవహించి ఇళ్లలోకి నీరు చేరడంతో వారి సమస్య తెలుసుకున్న గ్రామ సర్పంచ్ గంగణపల్లి పుష్పలత వెంకట శివరావు, కూటమి ప్రభుత్వ చొరవతో కాలువలోని పుడకని తీయించి కాలువలోని వ్యర్థలను తొలంగించారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ అనాది కాలంలో సుమారు వంద ఎకరాల సాగుకు ఈ కాలువ ఉపయోగ పడేదాని సాగర్ కాలువ నీళ్లు గ్రామంలో ఉన్న ఈ కాలువ గుండా ప్రవహించి,పంటల సాగుకు ఉపయోగకరంగా ఉండేదని కానీ ఇప్పుడు వ్యర్థాలకు నిలయంగా మారిందని, ఎన్ని ప్రభుత్వాలు మారిన గ్రామంలోని పారిశుధ్యానికి మార్గం లేక మురుగు నీరు మొత్తం ఈ కాలువ చేరుతుందని,ఒకప్పటి మంచినీటి కాలువ, ఇప్పుడు మురుగు కాలువగా మారిందని మురుగు వలన తీవ్రమైన రోగాలు సంభవిస్తున్నాయని, గ్రామ ప్రజలు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం చొరవ తీసుకొని ఈ కాలువకు పూర్వ వైభావం తీసుకువస్తే పంటల సాగుకు ఉపయోగ పడుతుందని గ్రామస్థులు కోరుకుంటూన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ చిరుమామిళ్ల శ్రీను, గ్రామ కార్యదర్శి బుకేశ్వరరెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిద్రా వ్యవస్థలో ఒప్పిచర్ల గ్రామ పంచాయతీ

### పట్టి పట్టనట్లు మండల ఉన్నతాధికారాలు



కారంపూడి మండలం, (శుభోదయం న్యూస్): పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా ఒప్పిచర్ల గ్రామ పంచాయతీ సుమారు 8వేలు పైచిలుకు ఓటర్లు ఉన్న ఈ పంచాయతీ డ్రైనేజ్ హబ్ గా మారింది. మాములుగానే మురుగు ఎక్కడక్కడ నీల్వ ఉంటుంది. వర్షం పడితే ఇంకా అంతే సంగతులు కనీసం ప్రజలు నడవడానికి కుడా దారి ఉండని పరిస్థితి కనిపిస్తుంది.గురజాల వెళ్లే రహదారి పక్కన ఎస్.సి కాలని ఉంది. రహదారి పక్కన ఒకవైపు డంప్ మరొక వైపు నీరు నీల్వ ఉండి కాలనీ వాసులకు దారి కుడా ఉండదు, వాహదారులు కుడా తీవ్రమైన ఇబ్బందిగా ఉంటుంది. గ్రామంలో విపరీతంగా డయేరియా ప్రబలుతున్న గాని, మురుగు నీరు, చెత్త, మొత్తం ఇక్కడ చేరి ఉన్న గాని దీని గురించి ప్రభుత్వం కానీ రాజకీయ నాయకులు కానీ కన్నెత్తికూడా చూడటం లేదు.మా వైపు చూడండి మహాప్రభు అంటూ కాలనీవాసులు మోరపెట్టుకున్న కానీ వారి మోర ఆలకించే నాధుడు లేడు అంటూ వారు గోడు వెళ్ళబోసుకుంటున్నారు. గ్రామంలో డయేరియా ఉన్న కాలనీ లో మురుగు కాలువలు తియ్యడం కానీ, బ్లీచింగ్ చల్లడం గాని చెయ్యలేదు, అంటూ కాలనీవాసులు వాపోతున్నారు. ఈప్పటికైనా ఉన్నతాధికారులు దీనిపై చర్యలు తీసుకుని ఈ సమస్య కు సత్వర పరిస్కారం చూపాలని వారు కోరుకుంటున్నారు.

## టంగుటూరు గ్రంధాలయంలో "చదవడం నాకిష్టం" కార్యక్రమం !



టంగుటూరు, (శుభోదయం న్యూస్): ప్రభుత్వ ఉత్తర్వుల్లో భాగంగా టంగుటూరు గ్రంథాలయంలో చదవడం నాకిష్టం కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని గ్రంథాలయంలోని వివిధ పుస్తకాలను నిశితంగా పరిశీలించి, గ్రంథ పఠనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయంలో సభ్యత్వ నమోదుకు ఆసక్తితో ఉన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రంథాలయ నిర్వాహకులు గుమ్మడి వర్ధన్ రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

## క్రికెట్ పోటీలలో కోచింగ్ క్యాంపు జట్టు విజయం ...



కదిరి, 01 సెప్టెంబర్, (శుభోదయం న్యూస్): పట్టణంలోని ప్రభుత్వం డిగ్రీ కళాశాల మైదానం నందు నిర్వహించిన టీ20 క్రికెట్ పోటీలలో ఆర్డీటీ కోచింగ్ క్యాంపు జట్టు ఏలైట్ జట్టుపై 6 పరుగుల తేడాతో గెలిచినట్లు క్రికెట్ కోచ్ నజీర్ తెలిపారు.హెూరాహెూరీగా జరిగిన పోటీలో మొదట బ్యాటింగ్ చేసిన క్యాంపు జట్టు 20 ఓవర్లలో 180 పరుగులు చేశారు. సాయి ప్రణీత్ 60,తాకిబ్ 55 నిశ్చయ్ 26 పరుగులు చేశారు.ఆ తరువాత బ్యాటింగ్ చేసిన ఏలైట్ జట్టు చివరి వరకు పోరాడి 174 పరుగులు చేశారు. మనోహర్ 60,ఎల్లప్ప 30,గౌస్ 20 పరుగులు చేశారు. క్రీడాకారులు దివంగత రోషన్ ( సీనియర్ క్రీడాకారుడు ) కు శద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమం లో వెటరన్ క్రీడాకారులు శామీర్,కరుణ, మహి తదితరులు పాల్గొన్నారు.

# సి.పి.ఎస్ వద్దు... ఓ.పి.ఎస్ ముద్దు...

## పాత పెన్షన్ విధానం సాధించడమే ఎస్ టి యు లక్ష్యం...




కదిరి, (శుభోదయం న్యూస్):రాష్ట్రంలో అమలవుతున్న సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని ఎస్టియు జిల్లా అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం నాడు సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ విధానాలకు వ్యతిరేకంగా ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేయాలని ఎస్టియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు హరి ప్రసాద్ రెడ్డి, చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉద్యోగ భద్రత, భవిష్యత్తుకు భరోసా లేని సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని గత రెండు దశాబ్దాలుగా పోరాడుతున్నామని, ప్రభుత్వాలు సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని హామీలు ఇస్తున్నాయి తప్ప అమలుపై మీనమేషాలు లెక్కిస్తున్నాయని ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా హామీ ఇవ్వని అనేక రాష్ట్రాలు సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్




విధానాన్ని అమలుపరుస్తున్నాయని, రాష్ట్రంలో మాత్రం ఓ పి ఎస్ తీసుకురావడంలో కమిటీలతో కాలయాపన చేస్తున్నాయని విమర్శించారు. పెన్షన్ ఉద్యోగి హక్కు అని బిచ్చ కాదని, పాతిక 30 సంవత్సరాలు ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేసి పదవీ విరమణ అనంతరం గౌరవప్రదంగా జీవించాలంటే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని తెలిపారు. ఉద్యోగి కాంట్రిబ్యూషన్ లేని ఓ పి ఎస్ విధానం ప్రతి ఉద్యోగి ఆకాంక్షిస్తుటే, ప్రభుత్వాం మాత్రం ఉద్యోగి ఆకాంక్షలకు విరుద్ధంగా ఆలోచిస్తూ రాష్ట్రంలో సిపిఎస్ స్థానంలో జిపిఎస్ అమలుకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని, ఉద్యోగుల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడంతో నిలుపుదల చేసిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మరో కొత్త పెన్షన్ పథకంగా యుపిఎస్ విధానాన్ని ఆగస్టు 22 న క్యాబినెట్ ఆమోదంతో తీసుకొచ్చిందని, ఈ యుపిఎస్ పెన్షన్ విధానాన్ని అవసరమైతే రాష్ట్రాల అమలు చేసుకోవచ్చని సూచనలు చేసిందని తెలిపారు. సిపిఎస్ , జిపిఎస్ విధానాలకు కేంద్రం తీసుకొచ్చిన యూనిఫైడ్ పెన్షన్ విధానం( యూ పి ఎస్ ) కి తేడా ఏం లేదని, కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడే ఇలాంటి విధానాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. పాత పెన్షన్ విధానానికి ఈ కొత్త పెన్షన్ పథకాలకు పోలికే లేదని, వెంటనే ఉద్యోగి కాంట్రిబ్యూషన్ లేని పాత పెన్షన్ విధానాన్ని రాష్ట్రంలో పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

### ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక కమిటీ మెంబర్ శ్రీనివాసులు

జిల్లా ఆర్థిక కార్యదర్శి గోపాల్ నాయక్, పూర్వ రాష్ట్ర ఆర్థిక కమిటీ మెంబర్ ప్రసాద్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జవహర్, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మి ప్రసాద్, జిల్లా కౌన్సిలర్ ఎన్ వి ఎన్ ప్రసాద్, జిల్లా ఆర్థిక కమిటీ సభ్యులు సంపత్ కుమార్, సుందర సుకుమార్, జిల్లా కార్యదర్శి రవిచంద్ర, జిల్లా జిల్లా కౌన్సిలర్ కిష్టప్ప, నరసింహమూర్తి, నాగేంద్ర, రామంజి వీర మహేశ్వర రవి నాయక్ శంకర్ నాయక్ శంకర్ నారాయణ సుధాకర్ కిష్టప్ప శ్రీనివాసులు విజయ్ కుమార్, నాగేంద్ర. రామచంద్ర రాజు, చంద్ర, సురేష్, వర్మ తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## కార్యకర్తలు ల్లో కష్టపడే వారికి సరైన గుర్తింపు..

## టీడీపీ కార్యకర్తలే పార్టీ కి బలం..

## టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాధం




విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):ప్రజలకి మూడు దశాబ్దాలుగా ఎన్నో సేవలు చేసిన నారా చంద్రబాబు సేవలు ప్రజలు ఎప్పటికి మరిచిపోలేరని ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధి ఆయనతో సాధ్యం అయింది అని ముఖ్య మంత్రి గా, ప్రతి పక్ష నేతగా ప్రజా సేవలో నేటివరకు ఉన్నారని ఈ సందర్భంగా నేడు జీవీఎంసీ 87 వార్డు కార్పొరేటర్, రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాధం అన్నారు. ఈ సందర్భంగా వార్డు కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం కష్టపడిన వారికి సరైన గుర్తింపు




లభిస్తుంది అని అన్నారు. ఆదివారం వార్డు కార్యాలయం వద్ద మన టీడీపీ యాప్ ద్వారా పార్టీ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకొని వెళ్లిన వారికి నారా లోకేష్ అభిమానిస్తూ ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వార్డు కార్యాలయం వద్ద స్థానిక కార్పొరేటర్ వారిని సన్మానించారు. ముందు గా దుస్సాలువ తో సన్మానించి పుష్పగుచ్చాము అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ కి కార్యకర్తలే బలం అని కార్యకర్తలు కృషి కృషి కి పార్టీ గుర్తిస్తుంది అని అన్నారు.సన్మాన గ్రహీతలు వార్డు అధ్యక్షులు బెల్లం కొండ రాజన్ రాజు, మాటూరి రాము, చొప్ప నూకరాజు ని సన్మానించి పార్టీ కార్యక్రమాలు విస్తృతం గా ప్రచారం చేయాలని అన్నారు. వారిని సన్మానించి అభినంధించారు.ఈ కార్యక్రమం లో సెక్రెటరీ సత్తిబాబు, జిల్లా నాయకులు డివి అప్పారావు,కళ్లేపల్లి శ్రీనివాస్ వర్మ,సీనియర్ నాయకులు సూరిశెట్టి పెంటారావు, మల్లా రాము, జాన్ రమేష్, దాలయ్య, భాగ్యలక్ష్మి, పాల్,వర్రే అప్పారావు, వెంకటరావు,బొండా అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

## స్పందించి ఆసుపత్రిలో చేర్చిన వందేమాతరం టీం




తనకల్లు, (శుభోదయం న్యూస్): శ్రీ సత్యసాయి జిల్లా అమడుగూరు మండలం కొట్టూరుపల్లికి చెందిన నాగభూషణం (35) పురుగులు మందు తాగాడు అన్న విషయం వందేమాతరం టీమ్ దృష్టికి రావడంతో వెంటనే జనసేనా ఉచిత అంబులెన్స్ లో తనకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.వెంటనే స్పందించిన జనసేనా టీమ్ మరియు వందేమాతరం టీమ్ సభ్యులు సంకు వెంకట రమణ, కోట్టి కిషోర్, బాగేపల్లి అశోక్ కు ధన్యవాదాలు తెలిపారు.

## నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా

## బాధ్యతలు స్వీకరించి నేటికి ముప్పై సంవత్సరాలు

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ నాయకులు చేజర్ల సతీష్



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 1 : బాపట్ల పట్టణం మొదటి సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి నేటికి ముప్పై సంవత్సరాలు ఐన సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు గారికి హార్దిక శుభాకాంక్షలు మీరు ముఖ్యమంత్రి అవడం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కి మూలం ప్రజల ఆనందానికి యువత ఉపాధికి కారణంత్వరలో పోలవరం పూర్తి చేసి అమరావతి నిర్మాణం జరిగి ప్రపంచ స్థాయి రాజధాని స్రుష్టికర్త గా విశ్వ యవనికపై మీ పేరు మార్మోగిపోబోతున్న స్వర్ణ యుగం లో మీతో కలిసి పనిచేసే భాగ్యం లభించడం మా పూర్వ జన్మ సుకృతం సార్ మీరెప్పుడూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లితూఅత్యంత ఆనందం గా మీ పరిపాలన జరగాలని ఆకాంక్షిస్తున్నామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ నాయకులు చేజర్ల సతీష్ తెలిపారు.

## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

## పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకోవాలి

### జనసైనికుడు గోగిన ఆదిశేషు




బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 1: బాపట్ల ముద్దుబిడ్డ జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం శ్రీ. కొణిదల పవన్ కళ్యాణ్ సెప్టెంబర్ రెండో తారీకు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకోవాలని రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న జనసేన నాయకులకు వీర మహిళలకు జనసైనికులకు ప్రజల అందరికీ తెలియజేయడమైనదని జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు తెలిపారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం



పిడుగురాళ్ల, (శుభోదయం న్యూస్): జనసేనపార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకుని, పల్నాడు జిల్లా గురజాల నియోజవర్గ శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు సారధ్యంలో పిడుగురాళ్ల మండల జనసేన పార్టీ అధ్యక్షుడు కామిశెట్టి రమేష్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వందమందికి పైగా జన సైనికులు, మెగా అభిమానులు



రక్తదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ ఉన్నం నాగమల్లికార్జునరావు హజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మునగా వెంకట్, బడిదల శ్రీనివాసరావు, దూదేకుల కాసిం, ఉప్పిడి నరసింహారావు, కామిశెట్టి అమలింగేశ్వరరావు, ఉమా మహేష్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు పాండురంగ శ్రీను, నియోజవర్గాధికార ప్రతినిధి వడ్డవల్లి సాంబశివరావు,ఎస్సీ సెల్ అధ్యక్షుడు పనితి రవి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు నెగరికంటి శివ,కోట హరి, జనసేన నాయకులు,మెగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తొగటవీర క్షత్రియ ముద్దు బిడ్డ కందికుంటకు సన్మానం





తనకల్లు, (శుభోదయం న్యూస్): కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ను తొగట వీర క్షత్రియ సంఘం మదనపల్లి వారు గజమాలతో దుస్సాలులతో ఘనంగా సన్మానించారు. ఆదివారం మదనపల్లిలోని చౌడేశ్వరి కళ్యాణ మండపంలో తొగటవీర క్షత్రియ సంఘం మదనపల్లి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన సభ సమావేశనికి ముఖ్యఅతిథిగా కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ హాజరయ్యి మాట్లాడారు. ఈ సందర్భంగా తొగట వీర క్షత్రియ సంఘం మదనపల్లి వారు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో చినబాబు, బండి రమణ, బండి శంకర, బండి అనిల్ మరియు వీర తోట క్షత్రియులు తదితరులు పాల్గొన్నారు.

## గోలి వాగు ప్రవాహ ఉధృతితో నిలిచిన రాకపోకలు



రెంటచింతల, (శుభోదయం న్యూస్): అల్పపీడం ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రెంటచింతల సమీపంలోని గోలి వాగు ప్రవాహ ఉధృతితో గత సాయంత్రం నుంచి మాచర్ల గుంటూరు ప్రధాన రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. శనివారం గుంటూరు డిపోకు చెందిన బస్సు గోలి వాగు ప్రవాహ గుంతలో పడి ఇరుక్కుపోవడంతో ప్రయాణికులు ఆందోళన చెందారు. అయితే వెంటనే స్పందించిన స్థానికులు బస్సును గుంత నుంచి బయటకు లాగే ప్రయత్నం చేయడంతో తృటిలో ప్రమాదం తప్పింది. గతంలో కూడా గోలి వాగు ప్రవాహ ఉధృతిలో కొంతమంది గల్లంతై మృతి చెందిన సంఘటనలు చోటు చేసుకున్న నేపథ్యంలో స్థానిక పోలీసులు అక్కడ సహాయ చర్యలు చేపట్టడం జరిగింది. శుక్రవారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం 9 గంటల వరకు 1080 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయిన క్రమంలో పరిస్థితిని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్థానిక రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. వాగు ప్రవాహ ఉధృతి తగ్గి గుంతలు పూడ్చే వరకు ఎటువంటి రాకపోకలకు అనుమతించరాదని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. గోలి వాగు ప్రవాహ ఉధృతి కారణంగా ఎటువంటి ఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు.

### రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

## ఎమ్మెల్యే వెగేసిన నరేంద్ర వర్మ రాజు



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 1 : బాపట్ల జిల్లా బాపట్ల పట్టణం శనివారం కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన ములపాలెం రోడ్డులో ఉన్న పొలాలను రైతులతో కలిసి పరిశీలించించిన బాపట్ల శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు ఈ కార్యక్రమంలో రైతులు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## ఒంగోలులో ఘనంగా ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు

### ఆత్మ రక్షణకు మార్షల్ ఆర్ట్స్ ఎంతో ఉపయోగపడతాయి: ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్






ఒంగోలు, (శుభోదయం న్యూస్): సిద్ధార్థ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఇంటర్ స్టేట్ కరాటే పోటీల్లో పాల్గొన్న విజేతలకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తు ముల అశోక్ రెడ్డి మెడల్స్ సర్టిఫికెట్స్ అందజేశారు. కరాటే మాస్టర్ నల్లూరి మోహన్ రావు ఆధ్వర్యంలో ఈ కరాటే పోటీలు జరిగాయి. ఆత్మ రక్షణకు మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని అటువంటి వాటిని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని దామచర్ల జనార్ధన్ అన్నారు. క్రీడలకు తమ వంతు ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు ఒంగోలు మహాలక్ష్మి కళ్యాణమండపంలో జరిగిన ఇంటర్ స్టేట్స్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తు మూల అశోక్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల నుండి సుమారు 600 మంది కరాటే విద్యార్థులు పాల్గొనడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. సిద్ధార్థ కరాటే అకాడమీకి మా వంతు సహకారం ఎప్పుడు ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త మండవ మురళీకృష్ణ, ప్రతిభ కళాశాలల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, కరాటే స్టేట్ ఎస్ కె డి ఎఫ్ ప్రెసిడెంట్ డాక్టర్ కే ఎం ఎల్ శాస్త్రి. డాక్టర్ గుండవరపు రాఘవ. హర్షిని విద్యాసంస్థల అధినేత జి.రవికుమార్ ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు, మండవ సుబ్బారావు. కుర్రా భాస్కర్ రావు. నల్లూరి జయప్రకాష్ నారాయణ . కరాటే కోచ్ లు విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.



# పండుగ వాతావరణంలో తుమ్మలపెంట రోడ్డుకు శంకుస్థాపన

### తొమ్మిది కిలోమీటర్లు భారీ ర్యాలీతో పాదయాత్ర చేపట్టిన కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి



కావలి, (శుభోదయం న్యూస్) : చల్లని ఆహ్లాదకర వాతావరణంలో భారీగా తరలివచ్చిన జన సందోహం మధ్య పండుగ వాతావరణంలో కావలి - తుమ్మలపెంట రోడ్డుకు శంకుస్థాపన కార్యక్రమం కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. 14.76 కోట్ల నేషనల్ డెవలప్మెంట్ బ్యాంక్ నిధులతో ఆర్అండ్ బి ఆధ్వర్యంలో ఈరోడ్డు ను నిర్మిస్తున్నారు.. నిర్లక్ష్యానికి అంతిమయాత్ర అంటూ కావలి పట్టణం నుంచి తుమ్మలపెంట వరకు 9 కిలోమీటర్లు భారీ ర్యాలీతో ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాదయాత్ర చేపట్టారు.. వేల సంఖ్యలో ప్రజలు, టీడీపీ, బీజేపీ జనసేన శ్రేణులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు.. ఆయా గ్రామాలకు విచ్చేసిన సమయంలో మహిళలు హారతులు పట్టి ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. దారి వెంట తెలుగు తమ్ముళ్లు పూలవర్షం కురిపించారు.. తుమ్మలపెంట చేరుకున్న అనంతరం రూరల్ మండల గ్రామాల్లోని మహిళలతో శిలాఫలాకాన్ని ఆవిష్కరింప చేశారు.. అనంతరం స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదటి సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 29 సంవత్సరాలు పూర్తి చేసుకొని 30వ సంవత్సరంలోకి అడుగు



పెట్టడం జరిగిందని, అలాంటి రోజున నిర్లక్ష్యానికి గురైన తుమ్మలపెంట రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు.. కావలి రూరల్ మండలంలో ఈరోజు పెద్ద పండుగ రోజని తెలిపారు. వరుణ దేవుడు రోడ్డు శుభ్రం చేసి దూలి మనపై పడకుండా స్వాగతం పలకడం జరిగిందన్నారు. గత పదేళ్లుగా ఈ రోడ్డుపై అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. గెలిచిన వెంటనే రోడ్డు పూర్తి చేస్తామని ఎన్నికల వేల చెప్పడం జరిగిందని, ఈరోజు మహిళా మణుల చేత శంకుస్థాపన చేయించడం జరిగిందన్నారు. రోడ్డు శంకుస్థాపనకు విచ్చేయమన్న ఒక్క పిలుపుతో నియోజకవర్గంలోని మొత్తం నాయకులు, కార్యకర్తలు సంఘీభావంగా ఇక్కడకు రావడం జరిగిందన్నారు. రోడ్డు, రవాణా, నీటి సౌకర్యాలు ఉన్న ప్రాంతం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందన్నారు. 2018లో నారా లోకేష్ ఈ గ్రామానికి వచ్చారని, అప్పుడే రోడ్డు వేసేందుకు అనుమతి ఇవ్వడం, నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి జలగలా మారి గత ఐదేళ్ల ప్రజల రక్తం తాగాడని విమర్శించారు. ఈ రోడ్డు నిర్మాణానికి ప్రతాప్ రెడ్డి కమిషన్లు అడిగారని, రోడ్డుకు అవసరమైన గ్రావెల్ ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారని, కాంట్రాక్టర్లు భయభ్రాంతులకు గురిచేశారన్నారు.. అదే కాంట్రాక్టర్ చేత ప్రస్తుతం ఈ తుమ్మలపెంట రోడ్డు నిర్మాణం చేపిస్తున్నామని తెలిపారు. అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి రోజున రాజుపాలెం - ఇసుకపల్లి రోడ్డు ప్రారంభిస్తామని తెలిపారు. దగదర్తి - బుచ్చి రోడ్డు నిర్మాణం కూడా త్వరలో చేపడుతున్నట్లు తెలిపారు.. తుమ్మలపెంట రోడ్డు నిర్మాణం డిసెంబర్ 31వ తేదీ లోగా పూర్తి చేసి, నూతన సంవత్సర వేడుకలు ఆ రోడ్డుపై నిర్వహించుకునేలా చూస్తామని అన్నారు.. నేను లోకల్ అని, ప్రజలతో ఉన్నానని, కావలిని కాపు కాస్తా అని తెలిపారు. ప్రధాని మోడీ చేతుల మీదుగా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రారంభం అయిందని, త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇక్కడికి వస్తారని హార్బర్ సందర్శిస్తారని, మత్స్యకారులకు అవసరమైన బోట్లను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఫిషింగ్ హార్బర్ వల్ల మత్స్యకారులు జీవితాల్లో వెలుగులు వస్తాయన్నారు.. కావలిని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి కరెప్షన్ గా మార్చారని, నేను కనకపట్నంగా మారుస్తానని అన్నారు.. ఫిషింగ్ హార్బర్, దామవరం ఎయిర్ పోర్ట్, రామాయపట్నం పోర్ట్ తో కావలి పారిశ్రామిక క్యారిడార్ గా మారబోతోందన్నారు.. ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తికాకముందే కావలిలో పరుగులు పెడుతున్న అభివృద్ధి చూసి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.. ఈ కార్యక్రమంలో ఆర్అండ్ బి అధికారులు, కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, పమిడి రవికుమార్ చౌదరి, జిల్లా ఉపాధ్యక్షులు బీద గిరిధర్, పలగాటి శ్రీనివాసులు రెడ్డి, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, పోతుగంటి అలేఖ్య, జనసేన కావలి నియోజకవర్గం ఇంచార్జ్ అలహరి సుధాకర్, కావలి నియోజకవర్గం లోని అన్ని మండలాల టిడిపి, బిజెపి, జనసేన పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.




## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా డీఎఫ్ఓపై విచారణ

### అవినీతి అధికారులపై చర్యలు చేపడతాం : రాజంపేట జనసేన పార్టీ సమన్వయకర్త ఏ దినేష్



సిద్ధవటం, సెప్టెంబర్ 1, (శుభోదయం న్యూస్): డిప్యూటీ సీఎం అటవీ మరియు పర్యావరణ శాఖ మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో అన్నమయ్య జిల్లా డీఎఫ్ఓ వివేక్ పై స్పెషల్ స్క్వాడ్డిఎఫ్ఓ శివకుమార్ ఆదివారం విచారణ చేపట్టారు మండల కేంద్రమైన సిద్ధవటం లో ఆదివారం రాజంపేట జనసేన పార్టీ సమన్వయకర్త ఏ దినేష్ మాట్లాడుతు రాజంపేట రాయచోటి వీరవల్లి మండలాలలో ఉన్న అటవీ ప్రాంతంలో అక్కడ చెయ్యరు నీరు ప్రవహిస్తుందని అక్కడ ఉన్న పులికొండ నిండా పచ్చదనంతో కిటకిటలాడుతుందన్నారు



ఇక్కడ ఉన్న చెయ్యరు రైతులు ఇసుక పుష్కలంగా దొరుకుతుందన్నారు గత వైసిపి పాలనలో ఇక్కడ ఇసుక రిచ్ పేరుతో ఇసుక ఇసుక పేరుతో ఇసుక తరలిస్తూ అటవీ ప్రాంతమంతా తవ్వేసి ప్రకృతిని నాశనం చేశారన్నారు ఈ ఘటనపై ఆర్డిఓ కానీ మిగతా అధికారులు ఎవరు పట్టించుకోకపోవడంతో ఇది గమనించిన రాజంపేట జనసేన పార్టీ సమన్వయకర్త గత ప్రభుత్వా నాయకుల ఇసుక దోపిడీపై ఎవరో పట్టించుకోలేదన్నారు ఈ విషయమై దినేష్ అప్పట్లో జిల్లా వ్యాప్తంగానే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా వెలుగులోనికి తెచ్చి చర్చనీయాంశమై చర్చ నీ అంశంగా మారింది అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లినప్పటికీ చర్యలు తీసుకోకపోవడంతో అటవీ ప్రాంతంలోని గ్రావెల్ మొత్తం యంత్రాలతో తవ్వేసి ఇసుక తరలించేందుకు నదిలో రహదారి వేసుకున్న వేసుకున్నారని అట్టి వారిపై చర్యలు తీసుకోవాలని దినేష్ కోరారు అన్నమయ్య డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ దృష్టికి ఈ సమస్యను అర్జీ రూపంలో తీసుకు వెళ్లడం జరిగిందన్నారు అవినీతి అధికారులపై చర్యలు తీసుకొని వారికే కఠినంగా శిక్షిం చాలని దినేష్ కోరారు ఫోటో అటవీ ప్రాంతంలో పరిశీలిస్తున్న జనసేన పార్టీ రాజంపేట సమన్వయకర్త దినేష్

## పవన్ కళ్యాణ్ జన్మదిన సంబరాలకు సిద్ధం కండి

### రాజంపేట నియ్షోజకవర్గ జనసేన నాయకులు అతికారి క్రిష్ణ



రాజంపేట (శుభోదయం న్యూస్) : నియ్షోజక వర్గ జనసేన పార్టీ నాయకులు అతికారి క్రిష్ణ ఆదివారం మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి పుట్టిన రోజు వేడుకలు ఈసారి ఊరు వాడ ఘనంగా నిర్వహించాలని జనసైనికులకు అభిమానులకు కార్యకర్తలకు పిలుపినిచ్చారు అధినేత పార్టీ స్థాపించినప్పటి నుండి ఎన్నో ఆటుపోట్లు అవమానాలు ఓటములకను ఎదురొడ్డి నిలిచి 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో దేశం మ్మెత్తం జనసేన వైపు చూసేలా చేసిన ఏకైక నాయకుడు రాజకీయ కెరటం మన పవన్ కళ్యాణ్ గారు అని అంతే కాకుండా అన్ని విషయాలల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి తోడుగా వుంటూ ఉపముఖ్యమంత్రి పదవి చేపట్టి కీలకమైన పలు శాఖలు తీసుకుని రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ పాలనలోనూ తనదైన మార్కు చూపెడుతూ ముందుకెళుతున్న అధినేత పవన్ కళ్యాణ్ గారు ప్రభుత్వంలో భాగమై డిప్యూటీ సి.యం హెూదాలో పలు మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న ఆయనకు ఈసారి ఊరు వాడ ఘనంగా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలపాలని అంతేకాకుండా సేనానికి ఇష్టమైన సమాజ సేవా కార్యక్రమాలు విరివిగా చెయ్యాలని అదేవిధంగా అధ్యక్షులు ఇచ్చిన క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర పిలుపును చాలెంజ్ గా తీసుకుని ప్రతి ఒక్కరూ మ్మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.

## అమ్మవారికి జలకళ

## భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు



సిద్ధవటం, (శుభోదయం న్యూస్) : మండల కేంద్రమైన సిద్ధవటం బస్టాండ్ కూడలిలో వెలసిన గ్రామ దేవత గంగమ్మ అమ్మవారికి గ్రామస్తులు అమ్మవారికి101 బిందెలు నీళ్లు పోసి కొబ్బరికాయలు కొట్టారు



మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు గ్రామ రైతులు భాజా భజంత్రీలతో రెండు ఎద్దుల బండ్లు కట్టుకొని అమ్మవారి గుడి చుట్టూ ఎడ్లబండ్లను తిప్పి సకాలంలో వర్షాలు పడినందువలన అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ గంగమ్మ గుడి చుట్టూ ఉన్న చిరు దుకాణాల వ్యాపారస్తులు స్వచ్ఛందంగా వారి దుకాణాలు పూర్తిగా తీసివేయాలని ప్రతి ఒక్కరూ ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## రెవరెండ్ డాక్టర్ సుదర్శన్ బాబుకు “వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్” లో చోటు!



టంగుటూరు, (శుభోదయం న్యూస్): టంగుటూరుకు చెందిన న్యూ లైఫ్ హెూలీ మినిస్ట్రీస్ అధ్యక్షులు రెవరెండ్ డాక్టర్ సుదర్శన్ బాబుకు, తాను అందించిన సామాజిక, క్రైస్తవ ఆధ్యాత్మిక సేవలను గుర్తిస్తూ ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ వారు సర్టిఫికెట్ ఆఫ్ కమిట్మెంట్ అవార్డును ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం టంగుటూరు వెంకటాయపాలెం రోడ్ లోని న్యూ లైఫ్ పరిశుద్ధ ఆరాధన మందిరం నందు ఏర్పాటుచేసిన అవార్డ్ ప్రధానోత్సవ కార్యక్రమంలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సౌత్ రీజియన్ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ ఉల్లాజి ఎలియాజర్ పాల్గొని, రెవరెండ్ డాక్టర్ సుదర్శన్ బాబుకు ఈ అవార్డును




బహూకరించడం జరిగింది. సీనియర్ పాస్టర్ సలగాని ఎస్తేర్ ప్రభుదాస్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు, న్యూ లైఫ్ హెూలీ మినిస్ట్రీస్ ఆఫ్ ఇండియా బోర్డు సభ్యులు, సంఘ సభ్యులు, పుర ప్రముఖులు, ప్రజలు పాల్గొని కోవిడ్ తదితర సమయంలో డాక్టర్ సుదర్శన్ బాబు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా రెవరెండ్ డాక్టర్ సుదర్శన్ బాబు మాట్లాడుతూ సమాజం వేదికగా సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని, పరిశుద్ధ గ్రంథం బైబిల్ లోని ఏసుక్రీస్తు బోధనలు తనకు ఆదర్శమని తెలిపారు. అదేవిధంగా తన జీవితానికి నిబద్ధతని అలవర్చింది తన తండ్రి గారైన స్వర్గీయ పాస్టర్ ఎస్ ప్రభుదాస్ గారేనని గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా తనకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన తమ కుటుంబ సభ్యులకు, సంఘ సభ్యులకు మరియు టంగుటూరు గ్రామ ప్రజలకు ఈ సందర్భంగా సుదర్శన్ బాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు పాలపాటి దిన్నే ఆలయ హుండీ లెక్కింపు

నల్లచెరువు, ( శుభోదయం న్యూస్ ): మండల కేంద్రంలో వెలసిన ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ పాలపాటి దిన్నే ఆంజనేయస్వామి ఆలయ శాశ్విత హుండీ లెక్కింపు కార్యక్రమం నేడు జరుగుతున్నట్లు ఆలయ ఈవో రవీంద్ర రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.శ్రావణమాసం సందర్భంగా నాలుగు శనివారాలపాటు జరిగిన స్వామివారి మహోత్సవాలులో భాగంగా పాల్గొన్న భక్తులు తమ ముడుపులను,స్వామివారికి సమర్పించిన కానుకలను లెక్కించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు,ఆలయ అధికారులు,అర్చకులు తదితరులు పాల్గొంటారన్నారు.

## మెడికల్ క్యాంపును పరిశీలించిన
# ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 1 : బాపట్ల జిల్లా ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు వరద ముంపునకు గురైన భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం ను మరియు మెడికల్ క్యాంప్ ను పరిశీలించి బాధితులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను ఆర్. డి. ఓ రవీందర్ గారితో కలిసి పరిశీలించిన లోక్ సభ ప్యానెల్ స్పీకర్ బాపట్ల పార్లమెంట్ సభ్యులు శ్రీ తెన్నేటి కృష్ణప్రసాద్ గారువరద ముంపు బాధితులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

# నేడు స్కూళ్లకు సెలవు

తనకల్లు ( శుభోదయం న్యూస్) : ఈరోజు అనగా సెప్టెంబర్ 2వ తేది సోమవారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో అధిక వర్షాలు కురిసే అవకాశం జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు, ప్రభుత్వ శెలవు దినముగా ప్రకటిస్తున్నట్లు తెలియజేశారు. ఏ ఒక్క ప్రైవేట్ పాఠశాలల్లో కూడా నిర్వహించకూడదని విధిగా సెలవును అమలు చేయాలని ఆయన కోరారు.

## నక్కల వాగును పరిశీలించిన అడ్డగుడూరు తహసీల్దార్ శేషగిరిరావు,..



అడ్డగూడూర్, (శుభోదయం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో గత రెండు రోజులుగా భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షానికి అడ్డగూడూర్ మండలంలోని వాగులు,వంకలు నిండి పొంగి పొర్లిపోతున్నాయి.సెలవు దినం అయిన ఆదివారం రోజున అడ్డగుడూర్ మండలం పరిధిలోని గోవిందాపురం అడ్డగూడూర్ రెండు గ్రామాల మధ్యలో సమీపాన ఉన్న నక్కల వాగు




గత రెండు రోజులుగా నిర్విరామంగా కురుస్తున్న వర్షానికి పొంగిపొర్లిపోతుండడంతో అడ్డగుడూర్ మండల తహసీల్దార్ శేషగిరిరావు స్వయంగా నక్కలవాగును పరిశీలించి వాహన దారులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగుచర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.వాగు దగ్గర వాహన దారులకు ఇబ్బంది కలకుండా రహదారిపై ఇంగ్లీష్ పదంలో ఉన్నటువంటి నెమ్మదిగా వెళ్ళు అనే బోర్డులు పెట్టడం జరిగింది.మండల ప్రజలు తప్పని పరిస్థితుల్లో బయటి రావాలే గాని అనవసరంగా రావొద్దు అని వీలు అయినంత వరకు దూరం ప్రయాణాలు మానుకోవాలని మండల ప్రజలను కోరారు. ఆయనతోపాటు యంపిడివో శంకరయ్య,యంపివో ప్రేమలత, అడ్డగుడూర్ ఆర్ఐ కార్యదర్శులు నరేష్ చంద్రశేఖర్, గ్రామస్తులు కందుకూరి అనిల్ గ్రామ పంచాయతీ సిబ్బంది బీరప్ప,చంద్రయ్య, గోవిందాపురం గ్రామ పంచాయతీ సిబ్బంది ఆరోగ్య బాటసారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్సీపీ పార్టీలో విద్యార్థి నాయకుల చేరిక




రామగుండం, (శుభోదయం న్యూస్): స్థానిక గోదావరిఖని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు ఎన్సీపీ పార్టీలో చేరడం జరిగినది. ఎన్సీపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గోలివాడ ప్రసన్న కుమార్ ముఖ్య అతిథి గా హాజరై "ఎస్.ఎఫ్.ఐ రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ నాగుల శివకుమార్ కు, తన అనుచరులకు, విద్యార్థి నాయకులకు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఉన్న ఎన్సీపీ పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గోలివాడ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ "భవిష్యత్తులో ఎన్సీపీ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ పార్టీగా ఎదుగుతుందని, విద్యార్థి నాయకులు ఎన్సీపీ పార్టీలో చేరడం శు భ సూచకం అని, విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం నేషనల్ స్టూడెంట్స్ కాంగ్రెస్ లో కీలక భాధ్యతలు అప్పగిస్తామని, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అలుపెరగని పోరాటం చేసి, విద్యార్థుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని, ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ ఆదేశాలతో ఈ జాయినింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని" అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు, మొలుగూరి మహేష్, అక్కపెల్లి చంద్రశేఖర్ ఆజాద్, కుమ్మరి నాగార్జున, బండ గోపిచంద్, సుందిళ్ల సూర్యమహదేవ్, నూనెటి పవన్, బొద్దుల వరుణ్, బదావత్ గురుదాస్ లతో పాటు అదిక సంఖ్యలో విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
### దోమ మండల కాంగ్రెస్ నాయకులు..



దోమ, (శుభోదయం న్యూస్):పాత ఇండ్లల్లో, పాత గోడల మధ్య ఉండవద్దు.వర్షం పడేటప్పుడు విద్యుత్ మరమ్మతులు చేయవద్దువిద్యుత్ స్తంభాలను, తీగలను ముట్టుకోవద్దు. రైతులు పొలాల్లో విద్యుత్ స్తంభాలకు తీగల కు దూరంగా ఉండండి.చిన్నపిల్లలు ఇంటి నుంచి బయటికెళ్లకుండా జాగ్రత్తపడాలి.ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి వెళ్లవద్దువర్షం పడుతున్నప్పుడు రోడ్ల మీద, చెట్ల కింద ఉండకూడదు.రోడ్ల మీద వాహనాలు వేగంగా వెళ్లకూడదు. రోడ్లపై భారీ వాహనదారులు వేగంగా వెళ్లడం ద్వారా బండ్లపై వెళ్లే వ్యక్తులు మరియు స్కూల్ కి వెళ్లే పిల్లలు వ్యక్తులు ఉంటారు.నీరు నిల్వ ఉన్న దగ్గర నెమ్మదిగా వెళ్లడం మంచిది.గోరు వెచ్చని నీళ్లు తాగుతూ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించండి. ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు స్థానికంగా అందుబాటులో ఉంటూ అవసరమైన చర్యలు చేపట్టండి.

## భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...
### మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి..



పరిగి, (శుభోదయం న్యూస్): భారీ వర్షాల సమయంలో ప్రతి ఒక్కరూ వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని, అత్యవసరమైతేనే బయటకు వెళ్ళాలని గత 2రోజులుగా వర్షాలు కురుస్తున్నాయని, మరో రెండు రోజులు వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలియజేశారు.వర్షాల వల్ల తడిసిన కరెంటు స్తంభాలు,విద్యుత్ తీగలు,ఇనుప స్తంభాలు తాగకుండా జాగ్రత్తగా ఉండండి.ఇంట్లో విద్యుత్ పరికరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.ముఖ్యంగా పిల్లలు,వృద్దులు బయటకు రాకుండా చూసుకోవాలి.రైతులు పొలాల్లో విద్యుత్ స్తంభాలు, తీగలకు దూరంగా ఉండండి. ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువలు చెరువుల వద్దకు వెళ్లకండి. శిథిలావస్థలో ఉన్న ఇళ్ళలో ఉండే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి.డ్రైనేజీ కాలువలు వాగులు వంకల వద్దకు ప్రజలు వెళ్ళకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలి..

## రాఘవపూర్ మాజీ ఎంపిటిసి గౌరవ వేతనం రికవరీకి 3 నోటీసులు జారీ
### రికవరీలో చట్టపరమైన చర్యలు శూన్యం
### పెద్దపల్లి ఎంపీడీవో జి.శ్రీనివాస్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1, (శుభోదయం న్యూస్): పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ కు చెందిన మాజీ ఎంపిటిసి తోట శ్రీనివాస్ ఎంపిటిసిగా కొనసాగిన కాలంలో ఎంపిటిసి పదవి రేషన్ డీలర్ నిర్వహిస్తూ రెండు విధములుగా ప్రభుత్వం నుండి లబ్ధి పొందుచున్నందున ఎంపిటిసి గా పొందిన గౌరవ వేతనం తేదీ: 1జూలై 2019 నుండి 30 మే 2021వరకు రూపాయలు 5000 చొప్పున 115000 రూపాయలు అంతే కాకుండా తేదీ: 1 జూన్ 2021 నుండి 31 జనవరి 2024 వరకు రూపాయలు 6500 చొప్పున 208000 రూపాయలు మొత్తం 323000 రూపాయలు ప్రభుత్వమునకు చెల్లించాలని మొదటి లేఖ సంఖ్య :ఎ/16/2024 ,తేదీ:02-02-2024 ,ను జారీ చేసి 180 రోజులు అవుతుంది.రెండవ లేఖ సంఖ్య : ఎ/16/2024,తేదీ:20-03-2024 ను జారీ చేసి 150 రోజులు అవుతుంది. అయినప్పటికీ మాజీ ఎంపిటిసి తోట శ్రీనివాస్ నుండి ఎలాంటి స్పందన రాలేదని మూడవ నోటీస్ లేక సంఖ్య : ఎ/16/2024,తేదీ:18-07-2024 ను జారీ చేసి 43 రోజులు అవుతుంది. అట్టి లేఖలో ఇట్టి సొమ్ము త్వరగా చెల్లించాలని ఆదేశిస్తూ చెల్లించని యెడల తోట శ్రీనివాస్ పై తగు చర్యలు తీసుకొనుటకు శాఖ ఉన్నతాధికారులకు నివేదిస్తామని 3వ నోటీసును జారీ చేశారు. ఈ సందర్భంగా 3 నోటీసుల జారీని ఉద్దేశిస్తూ ఫిర్యాదుదారుడైన స.హా.చట్టం కార్యకర్త, సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ మాట్లాడుతూ మండల ప్రజా పరిషత్ కార్యాలయం పెద్దపల్లి ద్వారా మాజీ ఎంపిటిసి తోట శ్రీనివాస్ కు 3 నోటీసులు రికవరీ కొరకు జారీ చేసి 6 నెలలు గడిచినప్పటికీ ప్రస్తుతం వరకు కూడా రికవరీ చేయలేకపోయారు. ఈ రికవరీ నోటీసులు జారీ చేసిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.శ్రీనివాస్ రికవరీలో పూర్తిగా నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తున్నారని తోట శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ గౌరవ వేతనం రికవరీలో చట్టపరమైన చర్యలు చేపట్టాలని బొబ్బిలి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

## అతి భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యల పై.....
## జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా
## సమీక్షించిన మంత్రి శ్రీనివాస్ రెడ్డి




ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్):రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న అతి భారీ వర్షాల దృష్ట్యా అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అవసరమైన పునరావాసా చర్యలు పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఆదివారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారితో కలిసి జిల్లా కలెక్టర్లతో అతి భారీ వర్షాలు దృష్ట్యా తీసుకుంటున్న చర్యలపై రివ్యూ నిర్వహించారు పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష డీసీపీ ఎం చేతన ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయే 48 గంటల పాటు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపినందున అధికారులంతా అప్రమత్తతో అందుబాటులో వుండాలని ఆదేశించారు.మున్సిపల్ పంచాయితి రాజ్ అధికారులు గ్రామ పరిధిలో పురాతన శిథిల భవనాలు గోడలు కూలే పరిస్థితులు ఉన్నట్లైతే వాటిని గుర్తించి నివాసితులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు చెరువులు వివిధ ప్రాజెక్టుల కాల్వలు నీటి నిల్వలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని చెరువులు



లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు.జిల్లా అధికారులు తహసీల్దార్ ఎంపీడీవో ఎంపిఓ భారీ వర్షాల నేపథ్యంలో హెడ్ క్వార్టర్ లో ఉండి సమన్వయంతో పనులు చేయాలనీ జిల్లాలో కంట్రోల్ రూంను ఏర్పాటు చేయాలని ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో ఫోన్ నెంబర్లను విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నార గ్రామాల్లోని లోతట్టు వంతెనల వద్ద నీటి ప్రవాహం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నీటి ప్రవహం అధికమై నట్లయితే దారులను మూసివేసి బారికేడ్లు సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కల్గకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ పునరుద్దరణ చర్యలు వేగవంతంగా చేపట్టాలని విద్యుత్ వైర్లు తెగి పడిపోయి నట్లయితే వెంటనే మరమత్తులు చేయాలని ఆదేశించారు.భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని లోతట్టు ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రజలను తరలించేందుకు సమీపంలో క్యాంపులు ఏర్పాటు చేసేందుకు వీలుగా సంసిద్దంగా ఉండాలని ఆదేశించారు.భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి ప్రాణ ఆస్థి జంతు నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు పరిస్థితి మెరుగు పడేవరకు చెరువుల వాగుల వద్ద చేపలు పట్టడానికి స్నానాలకు అనుమతించవద్దని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన...
## భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): శ్రావణమాసం మాస శివరాత్రి సందర్భంగా ఆదివారం నాడు సిద్దిపేట లోని మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజుఈ సందర్భంగా మాట్లాడుతూ శివుని ఆజ్ఞ లేనిదే చీమైన కుట్టదన్నారు. అల్పాష్యకుడు ఐన మార్కండేయుడు ఓం నమఃశివాయ పంచాక్షరీ మంత్రాన్ని అనునిత్యం స్మరించడం వల్ల చిరంజీవితత్వాన్ని పొందారన్నారు. ఆలయ అర్చకులు, వేద పండితులు మలిపేద్ది నాగేందర్ పాల్గొన్నారు.

## ఫోర్ మెన్ బింగి మల్లేశంకు పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలెంల దుర్గయ్య



అడ్డగూడూర్, (శుభోదయం న్యూస్) : యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లోని సితార ఫంక్షన్ హాల్లో జరిగిన బింగి మల్లేశం ఫోర్ మెన్ రిటైర్మెంట్ ఫంక్షన్ లో ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలెంల దుర్గయ్య శుభాకాంక్షలు తెలిపారు.తదనంతరం బాలెంల దుర్గయ్య మాట్లాడుతూ......విద్యుత్ ఉద్యోగులలో ఫోర్ మెన్ బింగి మల్లేశం సేవలు మరువలేవని ఆయనతో పని చేసిన రోజులు ఇప్పటికి కళ్ళయేదుట కనబడుతున్నాయని ఏరోజు కూడా విధుల పట్ల నిర్లక్ష్యం ఆలసత్యం వహించలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా నాయకులు డివిజన్ నాయకులు మరియు సభ్యులు పాల్గొని ఘనంగా సన్మానించడం జరిగింది డిపార్ట్మెంట్ తరుపున ఏం ఆర్ టి డిఈ, ఏడిఈ లు ఏఈ లు సబ్ ఇంగేనిర్స్, విద్యుత్ ఉద్యోగులు మల్లేశం ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి....
### ఎడతెరిపి లేని వర్షాల కారణంగా తగు సూచనలు
### సలహాలు చేసిన వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): రెండు మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని అత్యవసరమైతేనే తప్ప బయటకు వెళ్లకూడదని కోరిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ నేత బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. తడిసిన కరెంటు స్థంబాలకు దూరంగా ఉండాలని,చిన్న పిల్లలు మరియు వృద్ధుల పట్ల జాగ్రత్త వహించాలని,తమ ఇళ్లను, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని దీనిద్వారా దోమల బెడద ఉండదని పంట పొలాల్లో రైతులు విద్యుత్ పట్ల జాగ్రత్తగా ఉండాలని అదేవిధంగా మన గ్రామంలో గాని పట్టణంలో గాని తెరిచి ఉన్న డ్రైనేజీ ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని విన్నవించారు. అధికారులు మరియు కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన కోరారు.

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని....
### జిన్నారం మండలంలో సిఐ ఎస్సై తో కలసి
### పర్యటించిన జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం వావిలాల గ్రామంలో భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంలో చెరువులు కుంటలు వాగులు వంకలు పొంగుతున్న సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసేందుకు జిన్నారం సి ఐ సుధీర్ కుమార్ మరియు ఎస్సై నాగలక్ష్మిలతో కలిసి జిన్నారం తాజా మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ గ్రామంలో పర్యటించారు. వావిలాల పిర్న చెరువు నిన్నడంతో చుట్టుపక్కల గ్రామాలను అప్రమత్తం చేయడం జరిగింది. మండలంలోని గ్రామాలలో పురాతనమైన భవనాలు శిధిలావస్థలో ఉన్న ఇళ్లల్లో ఉండదని సురక్షితమైన ప్రాంతాల్లో ఉండాలని ప్రజలకు సూచించారు మరో రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని ప్రజలంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు అలాగే రైతులు పొలాలకు వెళ్లేటప్పుడు విద్యుత్ తీగలను చూసుకుంటూ జాగ్రత్తగా ఉండాలని గ్రామంలో ఉన్న కరెంటు స్తంభాలకు దూరంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో దళిత రత్న డా. ఏర్పుల శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాలలో భారీ వర్షాలు గత రెండు మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల రాష్ట్రంలోని పలు జిల్లాల ప్రజలందరూ జాగ్రత్తగా,అప్రమత్తంగా ఉండాలని,అత్యవసరమైతేనే తప్ప మీరు బయటకు వెళ్లాలని కోరుతూ,మీ ప్రాంతాల్లో తడిసిన కరెంటు స్థంబాలకు దూరంగా ఉండాలని,పంట పొలాల్లో రైతులు విద్యుత్ బోరు స్టార్టర్ రా పట్ల స్తంభాల పట్ల జాగ్రత్తగా ఉండాలని,గాలి,దుమారం,వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోరాదు అదేవిధంగా మన గ్రామంలో గాని పట్టణంలో గాని రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలలో గాని తెరిచి ఉన్న డ్రైనేజీ ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని కోరుతు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ, ప్రజలు తప్పనిసరి రోడ్ల పైన ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న వాహనదారులు అతివేగంగా ప్రయాణం చేయకుండా వర్షాల వల్ల వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు ఏర్పడే ప్రభావం ఉంది కనుక నెమ్మదిగా ప్రయాణం చేస్తూ చెట్ల వద్ద ఉండకుండా గాలి దుమారాలతో చెట్ల కొమ్మలు విరిగిపడే ప్రమాదం ఉన్నందున కరెంటు వైర్ల కింద ఉండకూడదని కరెంటు వైర్ల ద్వారా తీవ్ర ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్నందున రాష్ట్ర ప్రజలు వివిధ జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందిగా ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర పక్షాన రాష్ట్ర ప్రజలు బాగుండాలని కోరుకుంటున్నాను.

# ఊట్ల పెద్ద చెరువుకు పొంచి ఉన్న ప్రమాదం పై స్పందించిన తాసిల్దార్ జిన్నారం



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం ఊట్ల పెద్ద చెరువు అలుగుల వద్ద పొంచి ఉన్న ప్రమాదంపై సామాజిక మధ్యమాలలో వచ్చిన కథనాలపై స్పందించిన తాసిల్దార్ బిక్షపతి చెరువు అలుగు పై తాగు కార్యచరణ నిర్వహిస్తామని అలుగు కింద భాగంలో శిథిలా వ్యవస్థకు వచ్చిన భాగాన్ని తొలగించి తక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. చెరువుకు ఎలాంటి ప్రమాదం జరగకుండా కార్యాచరణ కార్యక్రమాలు తక్షణం చేపడతామనిఇరిగేషన్ అధికారులు రెవెన్యూ అధికారులు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారి ఏఈ దిలీప్ కుమార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ ఊట్ల మచ్చ శాఖ అధ్యక్షులు సుంకరబోయిన మహేష్, కర్రె రామకృష్ణ, చాకలి యాదగిరి, చాకలి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ఒరిస్సా కుటుంబానికి వైద్య సహాయ నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందించిన...

### కేజేఆర్ ఫౌండేషన్ అధినేత ఆనంద్ కృష్ణారెడ్డి



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ ప్రాంతంలో ఒడిస్సా రాష్ట్రానికి చెందిన అశోక్ మాల్ వయసు 42 సంవత్సరాలు అతను గత 20 సంవత్సరాలుగా వెంకట్ రెడ్డి నగర్ కాలనీలో నివసిస్తున్నాడు, ఇటీవల అనారోగ్యంతో లివర్ చెడిపోయి. గత నెల రోజులుగా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. అతని వైద్యం కోసం 20 లక్షల రూపాయలు కావాల్సి వచ్చింది అని రెక్కాడితే గాని డొక్కాడని పూట గడవని పరిస్థితి అతన్ని గవర్నమెంట్ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ చేసుకుందామని బంధువులతో చెప్పడం జరిగింది. ఇప్పటివరకు ఉన్న డబ్బులు అంతా వైద్యం కి ఖర్చులకు అయిపోయాయి. అశోక్ మాల్ భార్య పుష్పలత కే జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఫౌండేషన్ గారిని కలిసి మా ఆయన పరిస్థితి బాగాలేదు ముగ్గురు ఆడపిల్లలు నాకు నా పరిస్థితి అయోమయంగా ఉందని నా భర్తను రక్షించుకోవడం కోసం అంబులెన్స్ ఏర్పాటు కోసం వైద్యానికి మందుల ఖర్చుల కోసం మీరు ఏమైనా సహాయం చేయండని ఆనంద్ కృష్ణారెడ్డిని కోరడం జరిగింది. అశోక్ మాల్ భార్య మాటలు విన్న తర్వాత ఆనంద్ కృష్ణ రెడ్డి చలించి తన వంతుగా పదివేల రూపాయలు తక్షణమే నగదును అందజేస్తూ, తక్షణమే వైద్యం చేయించమనిఅతను భార్య వాళ్ళ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్నిస్తూ ఆ నిరుపేద కుటుంబాన్ని బాధితుని పరామర్శించడం జరిగింది.బాధిత నిరుపేద కుటుంబ సభ్యులు ఆనంద్ కృష్ణారెడ్డికి అభివందనాలు తెలియజేస్తూ మా పేదవాళ్ల కోసం మీరు నిత్యం సాయ సహకారం అందిస్తూ పేదల బతుకులకు దేవుడిగా మమ్ములను కాపాడుతున్నారని మీ మేలు ఎప్పుడూ మర్చిపోలేము అని అన్నారు, ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ పేదవారు కష్టాలలో ఉన్నప్పుడు ఆదుకునే వాడే నాయకుడు అమ్మ అని మా నాన్న ఎప్పుడు చెప్పేవారు కష్టాలు ఉన్నప్పుడు ఆదుకుంటే మన పిల్లలకు మంచి పుణ్యం వస్తుందని ఎప్పుడు చెప్పేవారు, నాకు తోచిన సహాయాన్ని కేజేఆర్ ఫౌండేషన్ ద్వారా సేవలను చేస్తున్నానని అన్నారు, ప్రజలందరూ ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా ఉండి దురు వ్యసనాలకు బానిసలు కాకుండా తన కుటుంబంతో ఆరోగ్యవంతమైన జీవితాలను కొనసాగించాలని కోరుకుంటున్నాను అని ఆనంద్ కృష్ణారెడ్డి అన్నారు.

## అమెరికా ప్రోద్బలంతోనే ఉక్రెయిన్ పాలస్తీనాలపై దాడులు చేస్తున్న ఇజ్రాయిల్

### ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ కడారి సునీల్



గోదావరి(శుభోదయం న్యూస్ ): అమెరికా సామ్రాజ్యవాదం మతోన్మాదం ఉక్రెయిన్. పాలస్తీనాలపై పథకం ప్రకారం ఇజ్రాయిల్ తో దాడులు చేపిస్తుందని ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ అన్నారు.. అమెరికా చెప్పు చేతుల్లో ఏ దేశం లేకపోయినా. ఇలానే అక్రమ నిర్బంధ దాడులు చేయించుడు ఆ దేశాన్ని సర్వనాశనం చేసుడు అమెరికాకు అలవాటుగా మారిందని అన్నారు. అమెరికా యుద్దోన్మాదం ప్రపంచ దేశాలని కబలిస్తుందని అన్నారు. దాడులను వెంటనే ఆపాలని దేశవ్యాప్తంగా ఈరోజు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చాయని అన్నారు ఉక్రెయిన్ పాలస్థినాలకు మద్దతుగా నిలవాలని భారత ప్రభుత్వం జోక్యం తీసుకొని. యుద్ధ నిర్మూలన కు కృషి చేయాలని అన్నారు..1948.49. సంవత్సరాల నుండి అమెరికా అండతో ఇజ్రాయిల్. ఉక్రెయిన్. పాలస్తీనాలపై దాడులు కొనసాగిస్తూనే ఉందన్నారు లక్షల ప్రాణాలు గాల్లో కలుస్తున్న. అమెరికా యుదోన్మదానికి రక్త దాహం తీరలేదు అన్నారు. ఐక్యరాజ్యసమితి వెంటనే జోక్యం చేసుకోని యుద్ధం ఆపాలని కోరారు.

## ఎస్‌జిఎఫ్ఐ జిల్లా స్థాయి క్రీడా ఎంపిక పోటీలు



గోదావరి(శుభోదయం న్యూస్ ): ఎన్టీపీసీ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఎస్‌జిఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ క్రీడా పోటీల్లో రామగుండం ఎస్సీ సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్ 17 కబడ్డీలో జె.రేష్మ (ఇంటర్ ఫస్టియర్), అండర్ 17 ఖోఖోలో కె.శ్రీనిప (పదవ తరగతి), కె.తేజస్ఫూర్తి (పదవ తరగతి), అండర్ 14 విభాగంలో కె.సిరి హర్షిణి (ఎనిమిదవ తరగతి), కె.దీక్షిత, రక్షితలు (9వ తరగతి), అథ్లెటిక్స్ విభాగం 400 మీటర్లలో కె.తేజస్ఫూర్తి (మొదటి బహుమతి), షాట్ పుట్‌లో ఆర్.శ్వేత రాయ్ (మొదటి బహుమతి), వాలీబాల్ అండర్ 17లో కె.నవ్య, పి.అక్షయ (ద్వితీయ బహుమతి) సాధించారు. ప్రతిభ కనబరిచిన రామగుండం ఎస్సీ సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఇ.మాధవి, పిడి రాజేశ్వరీ, పిఈటి రమాదేవి, ఉపాధ్యాయ బృందం,గురుకుల అధికారులు, సిబ్బంది పేరంట్స్ కమిటీ నాయకులు అభినందించారు.



# గురుకులాల్లో విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రామగుండం గురకుల పేరంట్స్ కమిటీ చ్కెర్మన్ కాంపల్లి సతీష్

రామగుండం, సెప్టెంబర్01, (శుభోదయం న్యూస్) : తెలంగాణలో గురుకులాల్లో విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రామగుండం ఎస్సీ సాంఘిక సంక్షేమ గురకుల కళాశాల పేరంట్స్ కమిటీ చ్కెర్మన్ కాంపల్లి సతీష్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని గురుకులాల్లలో పిల్లలు చనిపోతున్నా, ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురై హాస్పిటల్స్‌లో చేరుతున్నా ప్రభుత్వానికి మాత్రం చీమ కుట్టినట్లుగా కూడా లేదా అని ప్రశ్నించారు. గురుకులాల్లో పిల్లల బాధలు వింటే కన్నీళ్లు ఆగడం లేదని అన్నారు. కర్రలు విరిగేలా కొడుతున్నారని, నోటికొచ్చిన బూతులు, కులాలను సైతం ప్రస్తావించి తిడుతున్న సంఘటనలు గురుకులాల్లో చోటు చేసుకుంటున్నాయని కాంపల్లి సతీష్ పేర్కొన్నారు. పిల్లల బాధ వింటే కన్నీళ్లు ఆగడం లేదని, భయంతో వణికిపోతున్నారని, సమస్యలను ఎవరికైనా తెలిపితే మళ్లీ ఉపాధ్యాయులు మమ్మల్ని కొడతారేమో అని భయపడుతున్నారని తెలిపారు. అన్నం, పప్పులో పురుగులు వస్తున్న సంఘటనలు రాష్ట్రంలో నిత్యం జరుగుతున్నాయని, వాటిపై విద్యార్థులు తెలియజేస్తే అవి తీసి తినండి అని చెప్పి మరీ కొడుతున్నారని విద్యార్థులు కన్నీళ్లు సైతం పెట్టుకుంటున్న ఘటనలు బాధాకరమని పేర్కొన్నారు. అంతేగాకుండా ఆడపిల్లలు 2 కిలోమీటర్ల దూరం నడిచి జాతీయ రహదారిపై గంటల తరబడిగా ధర్నా చేస్తే కనీసం ఈ ప్రభుత్వానికి స్పందన లేదని



విమర్శించారు. పిల్లలు రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నా చీమకుట్టినట్లు కూడా లేదా అని ప్రశ్నించచారు. గురుకులంలో పాఠాలు చెప్పడం లేదని, గైడ్‌లు పెట్టుకొని ఎగ్జామ్ రాయమని టీచర్లే చెబుతున్నారన్నారని విద్యార్థులు చెప్పడం మరింత బాధాకరమని, విద్యా బుద్ధులే నేర్పే టీచర్లు ఈ విధంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. ప్రభుత్వం ఇప్పటి వరకు గురుకులాల్లో విద్యార్థులకు ఒక జత బట్టలు మాత్రమే ఇచ్చిందని, మరో జత ఇంకా ఇవ్వలేదని అన్నారు. బుక్స్ కూడా కొంత మందికి పార్ట్ 1, మరికొంత మందికి పార్ట్ 2 ఇచ్చి ఇద్దరు కలిసి చదువుకోవాలని చెప్పడం ఈ ప్రభుత్వానికి గురుకులాల మీద ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. ఫుడ్ పాయిజన్‌తో ఇప్పటి వరకు 500మందికి పైగా విద్యార్థులు అస్వస్థతకు గురై హాస్పిటల్స్‌లో చేరారని అన్నారు. 38 మంది విద్యార్థులు చనిపోయినా కనీసం ఈ ప్రభుత్వం కనికరించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్స్‌లో పాములు కరుస్తున్నా, ఎలుకలు కొరుకుతున్నా ప్రభుత్వం మాత్రం మొద్దు నిద్ర వీడడం లేదని ఎద్దేవా చేశారు. తన దగ్గరే ఉన్న విద్యాశాఖలో ఇన్ని దారుణాలు చూసి ఈ ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గు చేటని అన్నారు. అంతేగాకుండా జనవరి నుంచి ఇప్పటి వరకు మెస్ ఛార్జీలు, కాస్మో టిక్ బిల్లులు ఇవ్వలేదని, ప్రభుత్వం దీనిపై రివ్యూ చేయకపోవడం, కలెక్టర్లు పట్టించుకోకపోవడంతోనే ఈ పరిస్థితులు వస్తున్నాయన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంక్షేమ శాఖ మంత్రివర్యులు, శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణి, అడిషనల్ సెక్రటరీ హనుమంత్ నాయక్, గురుకుల సంబంధిత అధికారులు స్పందించి, గురుకులాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పేరంట్స్ కమిటీ నాయకులను అందరిని కలసి వచ్చే వారందరిని కలుపుకొని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రామగుండం గురకుల పేరంట్స్ కమిటీ చ్కెర్మన్ కాంపల్లి సతీష్ హెచ్చరించారు.

## ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి అధికారులందరూ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

### పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ. మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్



రామగుండం, సెప్టెంబర్01, (శుభోదయం న్యూస్): రామగుండం నియోజకవర్గం లో ఆదివారం రోజున కురుస్తున్నటువంటి భారీ వర్షాన్ని దుష్టిలో ఉంచుకొని పెద్దపల్లి జిల్లా మరియు రామగుండం నియోజకవర్గంలోని పలు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులందరూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని వర్షపు నీరు నిలవకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన గౌరవ పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ రాజ్ ఠాగూర్ గారు.. అదేవిధంగా రామగుండం నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇక్కడ ఇబ్బందులు జరిగిన ప్రజలకు అధికారుల దృష్టికి నా దృష్టికి తీసుకురండి అని చెప్పినఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్.

## ప్రజాస్వామ్యంలో అధికారులు ఎటువైపు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్): కరీంనగర్ నగరంలోని వావిలాలపల్లి గుండ్ల హనుమాన్ ఆలయం పక్కన 40 వ డివిజన లో నివసిస్తున్నా రమాదేవి వయసు 80 గతంలో అదే ప్రాంతానికి కార్పొరేటర్ గా చేసిన దంపతులు ఒంటెల సుమ ఒంటెల సత్యనారాయణ రెడ్డి మరియు వారి అనుచరులు కొన్ని సంవత్సరాలుగా మా ఇంటి పై దౌర్జన్యం చేస్తూ అక్రమ నిర్మాణాలు చేస్తూ హద్దులు తొలగిస్తూ మా ఇంటి ఆవరణలో నుంచి చెట్లను కొట్టివేసు మా ఇంటి పై హత్యాయత్నం చేసి అనేక విధాలుగా వేధిస్తుంటే అధికారులు నిమ్మకు నీరెత్తనట్టు చూస్తున్నారు దీనికి కారకులు ఎవరు ప్రజాస్వామ్యంలో పాలకులు అధికారులు అవినీతి వైపు ఉండడం చేత మా కుటుంబానికి జరుగుతున్నటువంటి అన్యాయాన్ని అక్రమాల్ని దౌర్జన్యాల్ని బెదిరింపులను వేధింపులను ఎవరు ఆపలేకపోతున్నారు దానికి కారణం ఆ ప్రాంతంలో అనేక సంవత్సరాలుగా నివసిస్తున్న రమాదేవి కుటుంబాన్ని గత కొంతకాలంగా రమాదేవి కి చెందిన భూమిని నాకే అమ్మాలని ఎవరికి ఈ వ్వకూడదు అంటూ బెదిరిస్తున్నారాని లేనియెడల చంపేస్తావని అనేక పర్యాలు బెదిరించరు కొంతమంది అధికారుల అండదండలు నాయకుల అండదండలు తో పాటు ఆర్థికంగా రాజకీయంగా సామాజికమైన బలమైన వ్యక్తులు ఒంటెల సుమ ఒంటెల సత్యనారాయణ రెడ్డి మరియు వారి అనుచరులు అనేక పర్యాయలు మా ఇంటిపై వచ్చి బెదిరించి నానా విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు గతంలో వీరు మా ఆధీనంలో ఉన్న భూమిలో చొరబడి నిబంధనలకు విరుద్ధంగా పేలుడు పదార్థాలను వినియోగించి బండరాళ్లను పేల్చడంతో వారిపై ఫిర్యాదు చేసిన నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు గతంలో సత్యనారాయణ రెడ్డి అతని భార్య వారి అనుచరుల పై చేసిన ఫిర్యాదులు అన్ని వెనక్కి తీసుకోవాలని లేకుంటే తీవ్ర పరిమాణాలు ఉంటాయని హెచ్చరించినారు మేము ఎప్పటికప్పుడు ఫిర్యాదు చేస్తూనే ఉన్నాము వాటన్నిటిపై ఆర్టిఐ దరఖాస్తులు చేయగా సరైన సమాధానమివ్వక నివేదికలు ఇవ్వక శ్వేత పత్రం విడుదల చేయక అధికారులు అలసత్వం చేయుచున్నారు పైగా మాకు అనేక విధాలుగా బెదిరింపులు జరిగాయి అనేక విధాలుగా వేధింపులు జరిగాయి ఆగస్ట్ 9 వ తేదీన మా ఇంటి పై దౌర్జన్యం చేస్తూ మా కుటుంబ సభ్యులను హతమార్చే ప్రయత్నం చేయగా త్రుటిలో తప్పించుకున్న ము కుటుంబ సభ్యులు రమాదేవి గాయపడగ అదే రోజు ఏసీపి కి అధికారికి ఫిర్యాదు చేయగా మరుసటి రోజు విచారణకు వచ్చి వారితో రాజీ కుదుర్చుకోవాలని సూసించారు అంతేగాని వారిపై ఎలాంటి చర్యలు గైకొనక పోవడం ప్రజాస్వామ్యంలో పాలకుల పరిస్థితి నిదర్శనం నేటికీ ఒంటెల సుమ ఒంటెల సత్యనారాయణ రెడ్డి కొంతమంది మహిళలు మరియు వారి అనుచరులు మారణయుధల తో హత్యాయత్యానికి ప్రయత్నించగా త్రుటిలో తప్పించుకొని ప్రాణాపాయం నుంచి బయటపడ్డాము అయినా బహిరంగంగానే బయటికి ర అంటూ భయభ్రాంతులకు గురిచేసి నా వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాలు యువజన సంఘాలు మానవ హక్కుల సంఘాలు న్యాయవాదులు ప్రజాప్రతినిధులు మేధావులు కోరుచున్నారు రమాదేవికి వారి కుటుంబానికి అండదండగా ఉంటామని న్యాయవాదులతో పాటు స్వచ్ఛంద సంస్థ సభ్యులు వారికి ఇంటికి వెళ్లి ధైర్యాన్ని కల్పించడం జరిగింది ఇప్పటికైనా అధికారులు చర్యలు గైకొని బాధితుల పక్షాన నిలబడి న్యాయం చేయాలని పలువురు కోరుచున్నారు.

## చికిత్స పొందుతూ రైతు మృతి

పాపన్నపేట,(శుభోదయం న్యూస్):చికిత్స పొందుతూ ఓ రైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మిన్పూరు గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు..గ్రామానికి చెందిన కర్రోళ్ళ శ్రీశైలం(52) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.గత నెల 24 పొలంలో పురుగుల మందు స్ప్రే చేయడం కోసం వెళ్ళాడు.స్ప్రే చేస్తుండగా స్పృహతప్పి అక్కడే పడిపోయాడు.అక్కడే పొలంలో ఉన్న కుటుంబీకులు గమనించి చికిత్స నిమిత్తం హైద్రాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం గాంధీకి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందాడు.మృతుడికి భార్య లక్ష్మీతో పాటు ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు.భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నాగిరెడ్డిపేట్, (శుభోదయం న్యూస్ ): మండలంలోని ఆత్మకూరు జిల్లా పరిషత్ హై స్కూల్ 2004-05 విద్య సంవత్సరాలకు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులు విద్యార్థులు ఒకరినొకరు పరిచయం చేసుకొని ప్రస్తుతం ఉన్న హోదాలను పాలుపంచుకున్నారు.పూర్వ ఉపాధ్యాయులను విద్యార్థులందరూ ఘనంగా పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సన్మానించారు.చిన్ననాటి జ్ఞాపకాలను,సంఘటనలు ఒకరినొకరు మల్లొకసారి గుర్తు చేసుకున్నారు.ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి మనిషికి కావాల్సింది హోదా కాదని పరిచయమైన స్నేహ బంధాన్ని కలకాలం గుర్తుంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు సాయన్న, సంతోష్,విజయ్ కుమార్,జై రాంరెడ్డి,విద్యార్థులు మన్మోహన్ రెడ్డి,సంతోష్ గౌడ్, విజయ్ కుమార్,ప్రశాంత్ కుమార్,రమేష్,రామ గౌడ్, నాగార్జున రెడ్డి,నవీన్,శ్రీనివాస్, గంగయ్య,నారాయణరెడ్డి,సిద్దు,దుర్గయ్య,స్పందన,పవిత్ర, మహేశ్వరి,రాణి,స్వప్న,కవిత, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## నెలాఖరులోగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### మంచిర్యాల నియోజకవర్గంలో నెలాఖరులోగా అభివృద్ధి కార్యక్ర మాలకు శంకుస్థాపనలు జరుగుతాయని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు



ఆదివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఐబీ చౌరస్తా లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం శం కుస్థాపనకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, కాంగ్రెస్ జాతీయ నేతలు హాజరవుతారన్నారు. రాళ్లవాగు వరద ముంపు వాటిల్లకుండా కరకట్టను నిర్మిస్తామని, అలాగే ఎత్తి పోతల పథకాలకు శంకుస్థాపన జరుగుతుందని చెప్పారు. ముల్కల్ల నుంచి బసంత్‌నగర్ గోదావరి నదిపై రూ.373 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం జరుగుతుం దని, నియోజకవర్గ కేంద్రంలో రెండో బ్రిడ్జి నిర్మాణం కేంద్రానికి ప్రతిపాదనలు వెళ్లాయన్నారు. ప్రతీ ఒక రైతుకు రుణమాఫీ, రైట్కుతుభరోసా అందిస్తామన్నారు. రూ.2లక్షల రుణమాఫీ విషయంలో ఎలాంటి అపోహలు వద్దని, సాంకే తిక కారణాల వల్లనే కొంత జాప్యం జరుగుతుందని, అంతే తప్ప ఏ రైతుకు నష్టం జరగదని చెప్పారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నా రు. బీఆర్ఎస్ నేతలు భూఆక్రమణ దారులకు మద్దతు ఇవ్వడం శోచనీ యమన్నారు. డీసీసీ అధ్యక్షురాలు సురేఖ, మున్సిపల్‌చైర్మన్ ఉప్పలయ్య, పాల్గొన్నారు.

### హామీలు నెరవేర్చి అభివృద్ధి చేస్తా

లక్షెట్టిపేటరూరల్: ఇచ్చిన హామీలను నెరవేర్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే కొక్కి రాల ప్రేంసాగర్‌రావు అన్నారు. గురునానక్ ఫంక్ష న్‌హాలులో 194 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మె ల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, సంక్షే మానికి కృషి చేస్తుందన్నారు. పదేండ్ల పాలనలో అప్పటి పాలకులు చేసిన నిర్లక్ష్యం, అక్రమాలను రానున్న రోజుల్లో ఎండగడతామన్నారు. రాష్ట్ర గిరి జన కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి, ఆర్డీవో రాములు, తహసీల్దార్ దిలీప్‌కుమార్, డీసీసీ ఉపాధ్యక్షుడు అశోక్‌కుమార్, పట్టణాధ్యక్షుడు ఆరీఫ్, మున్సిపల్ చైర్మన్ కాంతయ్య, ఫ్లోర్ లీడర్ నాగభూషణం, రమేష్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ఎదురుకోవడానికి సిద్ధంగా ఉండండి



**హైదరాబాద్, :** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు నేపద్యంలో ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కలెక్టర్లను ఆదేశించారు. ఖమ్మం నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి నది తీరం వెంబడి అధికారులు 24/7 అప్రమత్తంగా ఉండాలన్నారు. లిరాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలు గురించి ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, రాష్ట్ర ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. సచివాలయం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి లు పాల్గొన్నారు. సోమవారం కూడా రాష్ట్రంలో భారీ వర్షాలు ఉన్నట్టు వాతావరణ శాఖ చేసిన సూచనలను పాటించి లోతట్టు ప్రాంతాలు వరద ప్రభావిత ముంపు గ్రామాల్లో విద్యా సంస్థలకు సెలవులను ప్రకటించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. చెరువుల ఆక్రమణలు తొలగించే పనిలో నిమగ్నమైన హైడ్రా ప్రస్తుతం తొలగింపులను రెండు మూడు రోజుల పాటు విరామం ప్రకటించి ఈ విపత్తును ఎదుర్కొనేందుకు రెస్క్యూ ఆపరేషన్ టీమ్ లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో ముందు జాగ్రత్తగా తీసుకోవాల్సిన చర్యల గురించి హైడ్రా యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని పేర్కొన్నారు. వరద ముప్పు ప్రాంతాల్లో సహాయక చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, అవసరమైన ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలకు తరలించి తగిన భోజన వసతి, వైద్య సదుపాయం ఏర్పాటు చేయాలని చెప్పారు. వరద ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయక చర్యలను చేపట్టాలని అత్యవసర సేవలకు కావాల్సిన నిధులను ఆర్థిక శాఖ ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. వర్షాల నేపథ్యంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని ఉదయం మధిర తహశీల్దార్ కార్యాలయం నుంచి ఎన్పీడీసీఎల్ పరిధిలో ఉన్న విద్యుత్ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించినట్లు వెల్లడించారు. విద్యుత్తు, మంచినీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. వరద నీరు ఉధృతంగా ప్రవహించే రోడ్ల పైన వాహనాలను అనుమతించొద్దని పోలీస్ శాఖను ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో శనివారం అర్ధరాత్రి నుంచి పరిస్థితిని స్వయంగా తాను పర్యవేక్షిస్తున్నానని చెప్పారు. మధిర మండలం వంగవీడు గ్రామంలో వాగులో చిక్కుకున్న మత్స్య కార్మికుడు వెంకటేశ్వర్లను రక్షించినట్లు చెప్పారు.

### రాష్ట్ర ప్రభుత్వం చాలా అలర్ట్ గా ఉంది

రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలపై రాష్ట్ర ప్రభుత్వం చాలా అలర్ట్ గా ఉన్నదనీ, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు, చర్యలు తీసుకున్నదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన తర్వాత మీడియాతో డిప్యూటీ సీఎం మాట్లాడారు. వరద ముంపు, లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి అధికారులను అప్రమత్తం చేసి ముమ్మరంగా సహాయక చర్యలను చేపడుతున్నట్లు వివరించారు. జంట నగరాల్లో వరదల వల్ల ఏర్పడే విపత్తును ఎదుర్కోవడానికి హైడ్రా ను సన్నద్ధం చేశామని వెల్లడించారు. ఆపరేషన్ రెస్క్యూ టిమ్ లను అందుబాటులో ఉంచామని చెప్పారు.

## అధికారులు ఎవరూ సెలవులు పెట్టొద్దు..

## టెలి కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్..



**హైదరాబాద్, :** తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తుండటంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి అత్యవసర టెలికాన్ఫరెన్స్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. అధికారులెవరూ సెలవు తీసుకోవద్దని సీఎం రేవంత్ ఆదేశించారు. అత్యవసర విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ఎప్పటికప్పుడు సమాచారాన్ని సీఎంఓ కార్యాలయానికి పంపాలని ముఖ్యమంత్రి సూచించారు. ముఖ్యంగా వరద ప్రభావిత ప్రాంతాల్లో తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. అత్యవసర పని ఉంటే తప్ప బయటకు రావద్దని రేవంత్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అవసరం ఉంటే అధికారులకు ఫోన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు స్థానికంగా ఉండి సహాయక చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మరోవైపు కాంగ్రెస్ కార్యకర్తలు 24 గంటలూ అప్రమత్తంగా ఉండాలని, సహాయక చర్యల్లో భాగస్వాములు కావాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇక రాజధాని హైదరాబాద్ సహా పలు ప్రాంతాల్లో జనజీవనం స్తంభించింది. పట్టణాలు, నగరాల్లోని రోడ్లు, లోతట్టు ప్రాంతాల్లోని కాలనీలు జలమయమై ఇళ్లు జలమయమయ్యాయి. గ్రామాల్లో వరి, పత్తి, మొక్కజొన్న, జొన్నలు నీటమునిగాయి.

## నగరంలో రెడ్ అలెర్ట్.. ప్రజలకు ఆమ్రపాలి సూచన..



నగరంలో రెడ్ అలెర్ట్ కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి సూచించారు. సిటీలో 141 వాటర్ లాగింగ్ పాయింట్ ల వద్ద స్టాటిక్, మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలు ఎప్పటికప్పుడు నీటిని తొలగించేందుకు చర్యలు చేపట్టారు. మ్యాన్ హోల్స్ ఓపెన్ చేయకూడదన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. హైడ్రా జిహెచ్ఎంసి సమన్వయంతో పని చేసి ఎవ్వరికీ సమస్యలు రాకుండా చూస్తామన్నారు. నగరంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో తప్ప బయటకు రావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వర్షం తగ్గేవరకు సురక్షితంగా ఇంట్లోనే ఉండాలన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు బయటకు రాకుండా జాగ్రత్త వహించాలన్నారు. రోడ్లపై ఏర్పడ్డ గుంటలతో ద్విచక్ర వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా జిహెచ్ఎంసి సిబ్బంది పనిచేస్తుందన్నారు. ప్రజలకు అత్యవసరమైతే 040 21111111, 9000113667 నెంబర్ ల ద్వారా సంప్రదించాలని తెలిపారు. ని

## రష్యాలో కుప్పకూలిన హెలికాప్టర్.. 22 మంది మృతి



మాస్కో: తూర్పు రష్యాలో 22 మందితో ప్రయాణిస్తూ అదృశ్యమైన హెలికాప్టర్ ఘటన విషాదాంతమైంది. హెలికాప్టర్ కూలి పోయినట్లు అధికారులు ప్రకటించారు. హెలికాప్టర్ నుంచి చివరిసారి సంకేతాలు వచ్చిన ప్రాంతంలో హెలికాప్టర్ శకలాలను గుర్తించినట్లు వెల్లడించారు. హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్నవారిలో అందరూ చనిపోయినట్లు భావిస్తున్నామని, ఇప్పటివరకు 17 మంది మృతదేహాలు వెలికితీసినట్లు అధికారులు తెలిపారు. మిగతా ఐదుగురి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు చెప్పారు. ఎంఐ-8 శ్రేణికి చెందిన ఈ హెలికాప్టర్.. ముగ్గురు సిబ్బంది, 19 మంది ప్రయాణికులతో రష్యా తూర్పు ప్రాంతంలోని కమ్‌చత్కా ద్వీపకల్పంలోని వచ్కజెట్స్ అగ్ని పర్వతం సమీపం నుంచి శనివారం(ఆగస్టు31) బయల్దేరింది. కానీ, గమ్యస్థానానికి చేరలేదు. వచ్కజెట్స్ సమీపంలో రాడార్ నుంచి హెలికాప్టర్ మాయమైంది. ప్రతికూల వాతావరణ పరిస్థితులే ప్రమాదానికి కారణమైనట్లు అంచనా వేస్తున్నారు. ఎంఐ-8 శ్రేణి హెలికాప్టర్లు తరచు ప్రమాదాలకు గురవుతున్నప్పటికీ రష్యాలో వాటిని ఎక్కువగా వినియోగిస్తుండడం గమనార్హం.

# దేశంలోనే అతిపెద్ద మాఫియా



అల్లోపతి వైద్యులు తమకు తాము ఆధునిక వైద్యకారులుగా భావిస్తూ సహచర ఆయుర్వేద నేచురోపతి, యునాని, హోమియో వైద్యులను, వైద్యాన్ని చిన్న చూపు చూస్తున్నారు. తక్కువ చేసి మాట్లాడుతున్నారు. వీరిది అశాస్త్రీయ వైద్యమని ముద్ర వేస్తున్నారు. కానీ నిజానికి అల్లోపతీ వైద్యానికి లొంగని ఎన్నో రోగాలు ఈ మందులతో తగ్గిపోతున్నాయి. ఖర్చు కూడా వంద రెట్లు తక్కువ వుంటుంది. కానీ వీటిని ప్రజలను నమ్మరు. అందుకే ఫార్మా కంపెనీలను, హాస్పిటల్‌లను ప్రభుత్వమే నిర్వహించి మెడికల్ మాఫియాని ఆపాలి. లేకపోతే ఇవే ప్రజారోగ్యాన్ని గుత్తకు తీసుకోవడం ఖాయం. ఫార్మా మాఫియా.. ఇది ప్రతి వ్యక్తి నుండి ఏదో ఒక సమయంలో ధనం లాగేసుకుంటుంది. హాస్పిటల్ మాఫియా.. రోగం నయం చేయడానికి ప్యాకేజీ మాట్లాడుకుంటుంది. డాక్టర్.. ఫార్మా కంపెనీ వద్ద డయాగ్నస్టిక్ సెంటర్ వద్ద కమీషన్ మాట్లాడుకుంటాడు. డాక్టర్ చదువు చదవాలంటే కనీసం రెండు కోట్లు ఖర్చు పెట్టాలి. రెండు కోట్లు ఖర్చు పెట్టి చదివిన వారికి ప్రజలకు సేవచేయాలనే ధ్యాస ఉండదు. తను నేర్చుకున్న వైద్యంతో వ్యాపారం చేయాలనుకుంటాడు. ఇక ఫార్మా కంపెనీ వాడు తన మందులతో రోగం నయం కావాలి అని అనుకోడు. రోగం నయమైతే తన వ్యాపారం దెబ్బతింటది. కాబట్టి రోగం రోగి జీవితకాలం వరకు ఉండాలి, తన కంపెనీ మందులు వాడాలి అనుకుంటాడు. శాస్త్రవేత్త ఒక రోగం నయమయ్యే మందు కనుగొంటే దానిని బయటకు రానియ్యరు. అసలు ప్రభుత్వాలు రోగాలు నయం చేయగల మందులు కనుగొనడానికి శాస్త్రవేత్తలకు ఎందుకు తగిన నిధులు సమకూర్చడం లేదు.

### డబ్బులు దండుకోవడమే పనా..?

డాక్టర్ అనేవాడు ప్రస్తుతం ఎలా ఉన్నాడు అంటే నేను పది విల్లాలు కొనాలి. వందెకరాలు కొనాలి, అవి ఫార్మా కంపెనీలు కొనివ్వాలి. అందుకు వారి ఫార్మా కంపెనీల మందులే రాయాలి. ఇక తన ఇంటి ఖర్చులకు తన ఖర్చుల కోసం... అవసరం ఉన్నా లేకున్నా రోగులకు రక్త పరీక్షలు స్కానింగ్‌లు ఇతర పరీక్షలు రాయాలి. డయాగ్నస్టిక్ సెంటర్ వారు 40% కమీషన్ ఇస్తారు.. ఇదీ... ఎక్కువ మంది డాక్టర్ల ఆలోచన. రోగం నయం కావడానికి మందులు తయారు చేయడం లేదు. రోగం నయం కావద్దు మనిషి బ్రతికి ఉన్నంత కాలం అతని ఒంట్లో ఉండాలి. చనిపోయేవరకు మందులు వాడుతూనే ఉండాలి. షుగర్, బీపీ, థైరాయిడ్, కేన్సర్, హార్ట్ ఎటాక్, సిరం క్రియాటిని (కిడ్నీ రోగం) ఇలాంటివి తగ్గవు. తగ్గనివ్వరు. రోగి ఎన్ని రోజులు బతికితే మందులు అమ్ముకునే వారికి, హాస్పిటల్స్‌కు డాక్టర్‌లకు అంత లాభం.

### రోగాలు దేనికి పెరుగుతున్నట్లు?

అంతెందుకు.. చిన్న పిల్లలకు జలుబు చేస్తే చాలు, నాలుగైదు రకాల మందులు పది రోజులు వాడాలి. దానికి తోడు నెఫ్‌లైజర్ మిషన్ కొనుక్కొని ఇంట్లో పెట్టుకోవాలి. నార్మల్ డెలివరీకి ఒక ప్యాకేజీ, సిజేరియన్ డెలివరీకి ఒక ప్యాకేజీ.. నొప్పులు రాకుండా డెలివరీ కావాలంటే ఇంజక్షన్ దానికో రేటు. ఇంజక్షన్ కారణంగా వచ్చే వెన్నుపూస నొప్పికి, నడుం నొప్పికి మళ్లీ మందులు వాడాలి. నకిలీ మందులను గుర్తించడానికి సుమారు ఒక మూడు వందల మందులకు క్యూఆర్ అనే ఒక స్కానర్ పెట్టారు. కానీ మిగితా వాటికి అలాంటివి లేవు. మందులు నకిలివా మంచివా అని గుర్తించే నిపుణులను అవసరానికి తగ్గట్టుగా ప్రభుత్వం నియమించడం లేదు. సైన్స్ అభివృద్ధి చెందింది కానీ మనుషుల రోగాలు కూడా పెరుగుతున్నాయి.

### డాక్టర్లకు టార్గెట్ పెట్టి మరీ పిండేస్తే..

సిగరెట్ తాగితే క్యాన్సర్ వస్తుంది కానీ సిగరెట్ నిషేధించరు. గుట్కా తింటే క్యాన్సర్ వస్తుంది కానీ గుట్కా అందరికీ అందుబాటులో ఉంది. లిక్కర్ తాగితే లివర్ ఖరాబ్ అవుతుంది కానీ లిక్కర్‌ను నిషేధించరు. డబ్బు వున్న వాడు ఒకడు వంద కోట్లు పెట్టి హాస్పిటల్ కడుతాడు. నెలకు వంద కోట్లు సంపాదించాలి అని టార్గెట్ పెట్టుకుంటాడు. నెలకు లక్ష నుండి మూడు లక్షల వరకు డాక్టర్‌లకు జీతాలు ఇస్తూ, వారికి నెలకు ఎంత సంపాదించి పెట్టాలనేది టార్గెట్ పెడుతాడు. ఇక వైద్య విద్యార్థులకు బోధనలో నాణ్యత తగ్గింది. రోగి లక్షణాలను చూసి రోగాన్ని గుర్తు పట్టగలగాలి కానీ ఇప్పటి వైద్యులు రక్త పరీక్షల మీద, మూత్ర పరీక్షల మీద, స్కానింగ్ లాంటి వాటి మీద పూర్తిగా ఆధారపడి వైద్యం చేస్తున్నారు.

### ప్రజారోగ్యం మాఫియా చేతుల్లో..

శస్త్రచికిత్సకు పితామహుడు సుశ్రుతుడు పుట్టిన దేశం ఇది. ఆస్ట్రేలియాలో మెల్బోర్న్‌లోని రాయల్ ఆస్ట్రలేసియన్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్‌లో (%=బాజూ%) సుశ్రుతుడి విగ్రహం పెట్టుకున్నారు. గణ చరిత్ర గల భారత వైద్య విధానాన్ని నాశనం చేసి పాశ్చాత్య అల్లోపతీ వైద్యాన్ని వ్యాపారంగా మార్చుకొని రోగులను దోచుకుంటున్నారు. భారతీయ వైద్య విధానాలైన ఆయుర్వేదం, నేచురోపతి, యునాని, హోమియో లాంటి వాటిని ప్రభుత్వాలు పెంచి పోషించాల్సిన అవసరం ఎంతైనా వుంది. పాలకుల ఆలోచన మారకుంటే దేశంలో అతిపెద్ద మాఫియాగా మెడికల్ మాఫియా విజృంభించి ప్రజా రోగ్యాన్ని గుత్తకు తీసుకోవడం ఖాయం.

# లావోస్‌లో సైబర్ బానిసలు..

## సైబర్ నేరాల ముఠాల చేతుల్లో చిక్కుకొని విలవిల

## 47 మంది భారతీయులను రక్షించిన అధికారులు

న్యూఢిల్లీ: విదేశాల్లో ఉద్యోగం అంటే ఎవరికైనా సంబరమే. మంచి జీతం, జీవితం లభిస్తాయన్న నమ్మకంతో విదేశాలకు వెళ్తుంటారు. ఇండియా నుంచి చాలామంది ఇలాగే లావోస్‌కు చేరుకొని, సైబర్ నేరాల ముఠాల చేతుల్లో చిక్కుకొని అష్టకష్టాలు పడుతున్నారు. సైబర్ బానిసలుగా మారుతున్నారు. కొన్ని ముఠాలు ఉద్యోగాల పేరిట యువతపై వల విసిరి లావోస్‌కు తీసుకెళ్తున్నాయి. అక్కడికెళ్లాక వారితో బలవంతంగా సైబర్ నేరాలు చేయిస్తున్నాయి. ఇండియాలోని జనానికి ఫోన్లు చేసి, ఆన్‌లైన్‌లో డబ్బులు కొల్లగొట్టడమే ఈ సైబర్ బానిసల పని. మాట వినకపోతే వేధింపులు, దాడులు తప్పవు. లావోస్‌లో బొకియో ప్రావిన్స్‌లోని గోల్డెన్ ట్రయాంగిల్ ప్రత్యేక ఆర్థిక మండలి(సెజ్)లో ఏర్పాటైన సైబర్ స్కామ్ సెంటర్లలో చిక్కుకున్న 47 మంది భారతీయులను అక్కడి అధికారులు శనివారం రక్షించారు. వీరిని లావోస్‌లోని భారత రాయబార కార్యాలయంలో అప్పగించారు. బాధితుల్లో 30 మందిని క్షేమంగా స్వదేశానికి తరలించినట్లు రాయబార కార్యాలయం అధికారులు చెప్పారు. మిగిలినవారిని సాధ్యమైనంత త్వరగా తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.

### ఉచ్చులోకి యువత

ఉద్యోగం కోసం ఆశపడి ఉచ్చులో చిక్కుకున్న యువకులను సైబర్ నేరగాళ్లు లావోస్‌కు పంపిస్తున్నారు. అక్కడికి చేరగానే పాస్‌పోర్టు లాక్కుంటారు. బయటకు వెళ్లనివ్వరు. స్కామ్ సెంటర్లలో ఉండిపోవాల్సిందే. యువతుల మాదిరిగా గొంతు మార్చి ఫోన్లలో మాట్లాడాల్సి ఉంటుంది. నకిలీ యాప్‌లలో, ఫేక్ సోషల్ మీడియా ఖాతాల్లో అందమైన యువతుల ఫొటోలు పెట్టి జనాన్ని బురిడి కొట్టించాలి. రోజువారీ లక్ష్యాలు ఉంటాయి. నిర్దేశించినంత డబ్బు



కొల్లగొట్టకపోతే కఠినమైన శిక్షలు విధిస్తారు.

### జాబ్ ఆఫర్ అంటే గుడ్డిగా అంగీకరించొద్దు

ఉద్యోగాల కోసం లావోస్ వెళ్లి, సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకున్న 635 మంది భారతీయులను అధికారులు గతంలో రక్షించారు. గత నెలలో ఇండియన్ ఎంబసీ 13 మందిని కాపాడింది. వారిని భారత్‌కు తిరిగి పంపించింది. లావోస్, కాంబోడియా జాబ్ ఆఫర్లు వస్తే గుడ్డిగా అంగీకరించవద్దని, చాలావరకు సైబర్ మోసాలకు సంబంధించినవే ఉంటాయని, యువత అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ గత నెలలో లావోస్‌లో పర్యటించారు. నేరగాళ్ల ముఠాలు భారతీయ యువతను లావోస్ రప్పించి, బలవంతంగా సైబర్ నేరాలు చేయిస్తుండడంపై లావోస్ ప్రధానమంత్రితో చర్చించారు. సైబర్ ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.


# శాంతియత్నాలు ఆపొద్దు!



రష్యా-ఉక్రెయిన్ యుద్ధం పరిసమాప్తికి భిన్న మార్గాల్లో జరుగుతున్న ప్రయత్నాలు కాస్తా ఆ రెండు పక్షాల మొండి వైఖరులతో స్తంభించినట్టే కనబడుతోంది. రష్యాపై మరిన్ని దాడులు జరిపితే అది చర్చలకు సిద్ధపడుతుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ భావిస్తుండగా... దాన్ని పూర్తిగా లొంగ దీసుకునే వరకూ యుద్ధం ఆపే ప్రసక్తి లేదని రష్యా అధ్యక్షుడు పుతిన్ అధికార ప్రతినిధి తాజాగా తేల్చిచెప్పారు. యుద్ధం మొదలయ్యాక రెండు దేశాలతోనూ ఐక్యరాజ్యసమితితోపాటు భిన్న సంస్థలూ, దేశాలూ చర్చలు సాగిస్తూనే ఉన్నాయి. కానీ ఎవరికి వారు అంతిమ విజయం తమదేనన్న భ్రమల్లో బతుకున్నంత కాలం సమస్య తెగదు. అలాగని ఏదో మేరకు సమస్యలు పరిష్కారమవుతున్నాయన్నది వాస్తవం. ఉదాహరణకు హోరాహోరీ సమరం సాగుతున్నప్పుడు రెండేళ్ల క్రితం ఉక్రెయిన్ నుంచి ఆహారధాన్యాలు, ఎరువులు, పొద్దుతిరుగుడు నూనె ఉత్పత్తుల ఎగుమతులు నిలిచి పోగా ఐక్యరాజ్యసమితి చొరవ తీసుకుని రష్యా, ఉక్రెయిన్‌లతో మాట్లాడి సమస్యను పరిష్కరించింది. అప్పటికి యుద్ధం మొదలై ఆర్నెల్లు దాటింది. ఫలితంగా నిరుడు జూలై నాటికి దాదాపు మూడు న్నర కోట్ల టన్నుల ఆహారధాన్యాలు ఎగుమతయ్యాయి. ప్రపంచానికి ఆహార సంక్షోభం తప్పింది. ఇటీవలే ఈ రెండు దేశాల మధ్యా యుద్ధ ఖైదీల మార్పిడి కూడా జరిగింది. ఇరువైపులా చెరో 115 మంది సైనికులకూ చెర తప్పింది. తెర వెనక తుర్కియే సంక్షోభ నివారణకు ప్రయత్నిస్తుండగా ప్రధాని మోదీ అటు రష్యా, ఇటు ఉక్రెయిన్ సందర్శించి ఇరు దేశాల అధినేతలతోనూ మాట్లాడారు. వచ్చే నెలలో ఐక్యరాజ్యసమితి సమావేశాలకు వెళ్లినప్పుడు ఆయన మరోసారి జెలెన్‌స్కీని కలవ బోతున్నారు. అలాగే అక్టోబర్‌లో బ్రిక్స్ సమావేశాల కోసం రష్యా వెళ్లబోతున్నారు. మోదీ ఉక్రెయిన్ వెళ్లినందుకు పుతిన్ కినుక వహించినట్టే, అంతక్రితం రష్యా వెళ్లినందుకు జెలెన్‌స్కీ నిష్ఠూరాలాడారు. ఇప్పటికైతే ఉక్రెయిన్ ఒకవైపు నువ్వా నేనా అన్నట్టు రష్యాతో తలపడుతున్నా... డ్రోన్‌లతో, బాంబులతో నిత్యం దాడులు చేస్తున్నా చర్చల ప్రస్తావన తరచు తీసుకొస్తోంది. రష్యా చర్చలకు వచ్చి తీరుతుందని జెలెన్‌స్కీ ఇటీవల అన్నారు. అయితే ఇదంతా ఊహలపై నిర్మించుకున్న అంచనా. నిరంతర దాడులతో రష్యాకు గత్యంతరం లేని స్థితి కల్పిస్తే... ఆ దేశం చర్చలకు మొగ్గుచూపుతుందన్నది ఈ అంచనా సారాంశం. నిజానికి నాటో దేశాలు నిరంతరం సరఫరా చేస్తున్న మారణా యుధాలతో, యుద్ధ విమానాలతో ఉక్రెయిన్ దాదాపు మూడేళ్లుగా తలపడుతూనే ఉంది. పర్యవసానంగా గతంలో కోల్పోయిన కొన్ని నగరాలను అది స్వాధీనం చేసుకుంది కూడా! కానీ రష్యా ప్రతిదాడులతో అవి ఎన్నాళ్లుంటాయో, ఎప్పుడు జారుకుంటాయో తెలియని స్థితి ఉంది. అత్యుత్సాహంతో ఉక్రెయిన్‌కు అత్యాధునిక ఆయుధాలను, ఎఫ్-16 యుద్ధ విమానాలను తరలించిన అమెరికా నెలలు గడుస్తున్నా వాటి వినియోగానికి ఇంతవరకూ అనుమతినివ్వనే లేదు. ఉదాహరణకు ఉపరితలం నుంచి ప్రయోగించే సైనిక వ్యూహాత్మక క్షిపణి వ్యవస్థ (ఏటీఏసీఎం) 300 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాన్ని అవలీలగా ఛేదిస్తుంది. బ్రిటన్-ఫ్రాన్స్ సంయుక్తంగా రూపొందించిన స్టార్మ్ షాడో 250 కిలోమీటర్ల దూరంలోని దేన్నయినా ధ్వంసం చేస్తుంది. ఈ రకం క్షిపణుల్ని గగనతలం నుంచి ప్రయోగిస్తారు. మరోపక్క జర్మనీ తయారీ టారస్ క్షిపణి కూడా ఇటువంటిదే. పైగా ఇది అమెరికా తయారీ క్షిపణిని మించి శక్తిమంతమైంది. 500 కిలోమీటర్లకు మించిన దూరంలోని లక్ష్యాన్ని గురిచూసి కొడుతుంది. ఇవన్నీ ఇంచుమించు ఏడాదిగా ఉక్రెయిన్ సైనిక స్థావరాల్లో పడివున్నాయి. ఎందుకైనా మంచిదని కాబోలు అమెరికా తన ఎఫ్-16లను నేరుగా ఉక్రెయిన్‌కు ఇవ్వకుండా నెదర్లాండ్స్, డెన్మార్క్‌లకు పంపి వారి ద్వారా సరఫరా చేసింది. వీటి వినియోగానికి ఉక్రెయిన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని బ్రిటన్, ఫ్రాన్స్ పట్టుబడుతుండగా అమెరికాతోపాటు జర్మనీ కూడా ఆ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అదే జరిగితే యుద్ధ తీవ్రత మరింత పెరిగి, రష్యా ఎంతకైనా తెగించే పరిస్థితి ఏర్పడొచ్చునని అమెరికా, జర్మనీ ఆందోళన పడుతున్నాయి. తన భూభాగంలోకి చొచ్చుకొచ్చి ఉక్రెయిన్ డ్రోన్ దాడులు చేస్తున్నా రష్యా నిర్లిప్తంగా ఉండిపోతుండగా ఈ అనవసర భయాలేమిటన్నది బ్రిటన్, ఫ్రాన్స్‌ల వాదన. కానీ ఒకసారంటూ ఎఫ్16లు వచ్చి పడితే, అత్యాధునిక క్షిపణులు విధ్వంసం సృష్టిస్తే రష్యా ఇలాగే ఉంటుందనుకోవద్దని పెంటగాన్ హెచ్చరిస్తోంది. తప్పనిసరైతే ఉక్రెయిన్ సరిహద్దుల ఆవల ఉన్న రష్యా స్థావరాలను లక్ష్యంగా చేసుకోమంటున్నది. ఈమధ్య క్రిమియాపై దాడికి అనుమతించింది. కానీ కూటమి మధ్య ఏకాభిప్రాయం కుదిరితే తప్ప రష్యా నగరాల జోలికి పోవద్దని చెబుతోంది. అంతగా భయపడితే అసలు ఇలాంటి ఆయుధాలు, యుద్ధ విమానాలు తరలించటం దేనికి? అవేమైనా ఎగ్జిబిషన్‌కు పనికొచ్చే వస్తువులా? వాటిని చూసి రష్యా 'పాహిమాం' అంటూ పాదాక్రాంతమవుతుందని అమెరికా నిజంగానే భావించిందా యుద్ధం ఏళ్లతరబడి నిరంతరం కొనసాగుతుంటే ఎప్పుడో ఒకప్పుడు పరిస్థితి చేజారే ప్రమాదం ఉంటుంది. కనుక అమెరికా, పాశ్చాత్య దేశాలు వివేకంతో మెలగాలి. యుద్ధ విరమణకు సకల యత్నాలూ చేయాలి. దాడులతో ఒత్తిడి తెస్తే రష్యా దారికొస్తుందనుకుంటున్న ఉక్రెయిన్‌కు తత్వం బోధపడాలంటే ముందు అమెరికా సక్రమంగా ఆలోచించటం నేర్చుకోవాలి. ఉక్రెయిన్-రష్యా ఘర్షణ, గాజాలో ఇజ్రాయెల్ ఊచకోతలు ఆగనంతవరకూ ప్రపంచం సంక్షోభం అంచున ఉన్నట్టే లెక్క. అందుకే ప్రపంచ దేశాలు అప్రమత్తం కావాలి. శాంతి నెలకొల్పడానికి ప్రయత్నిస్తూనే ఉండాలి.




## సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం.. వారికి రూ.5 లక్షలు



**అమరావతి,:** ఏపీ, తెలంగా?. రెండు తెలుగు రాష్ట్రాల్లోను వానలు జోరెత్తుతున్నాయి. విజయవాడలో గత 20 సంవత్సరాల్లో ఎన్నడూ లేనంత వర్షం కురిసింది. గుంటూరు నుంచి విజయవాడ మధ్యలో ఉన్న కాజా టోల్ ప్లాజా వద్ద నీరు నిలిచిపోవడంతో ప్రజలెవరూ బయటకు రావద్దని పోలీసులు సూచిస్తున్నారు. మరోవైపు హైదరాబాద్ లో కుండపోతగా వర్షం కురుస్తోంది. మరో రెండురోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండమే ఈ వర్షాలకు కారణం. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పటికప్పుడు ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ కీలక ఆదేశాలు జారీచేస్తున్నారు. ప్రజలకు అధికారులు నిరంతరం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వివిధ శాఖలకు చెందిన అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఒక్కో జిల్లాకు రూ.3 కోట్ల చొప్పున, తక్కువ తీవ్రత ఉంటే ఒక్కో జిల్లాకు రూ.2 కోట్ల చొప్పున అత్యవసర సాయాన్ని విడుదల చేశారు. జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించాలంటూ చంద్రబాబు ఆదేశించారు. ప్రయివేటు విద్యాసంస్థలు ప్రభుత్వ ఆదేశాలు అనుసరించాలి భారీ వర్షాలు కురుస్తున్న జిల్లాల్లోని పాఠశాలలకు సోమవారం సెలవు ప్రకటించారు. పరిస్థితిని సమీక్షించి మంగళవారం కూడా సెలవు విషయంపై ఓ నిర్ణయం తీసుకుంటారు. ప్రయివేటు విద్యాసంస్థలు సెలవులివ్వడంలేదని వార్తలు వస్తుండటంతో కచ్చితంగా ప్రభుత్వ ఆదేశాలను అనుసరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో రైళ్లను కూడా అధికారులు రద్దు చేశారు. ఫలక్ నుమా, గోల్కొండ, సికింద్రాబాద్ - గుంటూరు ఇంటర్ సిటీ, శాతవాహన, విశాఖ-సికింద్రాబాద్ వందేభారత్, శబరి, దేవనగరి, కరీంనగర్-తిరుపతి సూపర్ ఫాస్ట్.. తదితర రైళ్లను రద్దు చేశారు. మహబూబాబాద్ సమీపంలోని అయోధ్య కట్ట తెగడంతో విజయవాడ-కాజీపేట మార్గంలో పలు రైళ్లు నిలిచిపోయాయి. ప్రయాణికుల కోసం దక్షిణ మధ్య రైల్వే హెల్ప్ లైన్ ఏర్పాటు చేసింది.

## తిరుమలలో నెల రోజుల్లో విశేషంగా..




**అమరావతి,:** తిరుమలలో భక్తుల రద్దీలో మార్పు లేదు. తాకిడి కొనసాగుతోంది. శ్రావణమాసం చివరి శనివారం కావడం వల్ల భక్తులు తిరుమలకు పోటెత్తారు. 81,207 మంది స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 31,414 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 4.53 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో అయిదు కంపార్టుమెంట్లల్లో భక్తులు వేచి ఉన్నారు. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వ దర్శనానికి ఎనిమిది గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లల్లో ఉన్న వారికి శ్రీవారి సేవకులు మంచినీరు, పాలు, అల్పాహారాన్ని అందించారు. అక్టోబర్ 4 నుంచి 12వ తేదీ వరకు తిరుమలలో నవహ్నిక సాలకట్ల బ్రహ్మోత్సవాలను వైభవంగా జరుగనున్నాయి. అక్టోబర్ 3వ తేదీ సాయంత్రం అంకురార్పణతో ఈ ఉత్సవాలు ప్రారంభమౌతాయి. బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజు ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 7 గంటల నుంచి 9 గంటల వరకు వాహన సేవలు ఉంటాయి. 4వ తేదీన సాయంత్రం 5:45 నుంచి 6 గంటల వరకు వేదమంత్రోచ్చారణల మధ్య ధ్వజారోహణం చేస్తారు శ్రీవారి అర్చకులు. రాత్రి 9 గంటలకు శ్రీమలయప్ప స్వామివారిని పెద శేష వాహనంపై ఊరేగిస్తారు. 5న ఉదయం 8 గంటలకు చిన్న శేష వాహనం, మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు స్నపనం, రాత్రి 7 గంటలకు హంస వాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. దీనికోసం ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి తిరుమలలో. బ్రహ్మోత్సవాల సమయంలో తిరుమలకు వచ్చే లక్షలాదిమంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా టీటీడీ అధికారులు విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టారు. రోజూ లక్షమంది వరకు భక్తులు శ్రీవారిని దర్శించే అవకాశం ఉందని అంచనా వేస్తోన్నారు. కాగా- సెప్టెంబర్ నెలలో తిరుమలలో నిర్వహించే పర్వదినాలు, విశేష ఉత్సవాల జాబితాను టీటీడీ అధికారులు విడుదల చేశారు. ప్రతి నెలలో శ్రీవారికి నివేదించే కార్యక్రమాలు, పండగలు, వివిధ విశేష ఉత్సవాలకు సంబంధించిన జాబితాను సంబంధిత నెల ప్రారంభానికి ముందే విడుదల చేయడం ఆనవాయితీగా పెట్టుకున్నారు అధికారులు. ఇందులో భాగంగా సెప్టెంబర్‌లో నిర్వహించే పండగల జాబితాను విడుదల చేశారు. 5వ తేదీన బలరామ జయంతి నిర్వహిస్తారు.అదే రోజున వరాహ జయంతి వేడుకలను చేపడతారు. 7వ తేదీన వినాయక చవితి సందర్భంగా శ్రీవారి ఆలయంలో ప్రత్యేక వేడుకలను జరుపుతారు. సెప్టెంబరు 17వ తేదీన అనంత పద్మనాభ వ్రతం, 18వ తేదీన పౌర్ణమి గరుడసేవ, 28న సర్వ ఏకాదశిని నిర్వహించనున్నట్లు తెలిపారు.

## సోమవారం రాష్ట్రవ్యాప్తంగా విద్య సంస్థలన్నింటీకి సెలవు..



**హైదరాబాద్, :** వ్యాప్తంగా గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తోన్నాయి. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిశాయి. ఈ భారీ వర్షాలు సోమవారం కూడా కురిసే అవకాశం ఉన్న వాతావరణ శాఖ తెలిపింది. దీంతో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. పాఠశాలలకు వెళ్లే పిల్లలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలన్నింటీకి రేపు (సోమవారం) సెలవు ప్రకటించింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటన చేశారు. అలాగే ప్రభుత్వ విభాగాలకు సెలవులు రద్దు చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తోన్న నేపథ్యంలో సహాయక చర్యలకు ఆటంకాలు ఏర్పడకుండా అన్ని గవర్నమెంట్ డిపార్ట్మెంట్?లకు సెలవులు క్యాన్సిల్ చేసినట్లు ప్రకటించారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు అనవసరంగా బయటకు రావొద్దని మంత్రి కోరారు. ప్రమాదకరమైన రోడ్లపైకి వాహనాలు వెళ్లకుండా నిలిపివేయాలని పోలీసులను ఆదేశించినట్లు వివరించారు. అత్యంత భారీ వర్షాలతో ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో తీవ్ర నష్టం ఏర్పడిందని పేర్కొన్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. వాతావరణ శాఖ తెలంగాణలోని మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల, నిజామాబాద్, కామారెడ్డి, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, కుమురం భీం, మంచిర్యాల, జగిత్యాల, జయశంకర్, ములుగు, వరంగల్, హనుమకొండ, జనగామ, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో ఆరెంజ్ అలెర్ట్ జారీ చేయగా.. నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, సిద్దిపేట,రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, యాదాద్రి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మెదక్ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

## శ్రీశైలం వెళ్లే భక్తులకు పోలీసుల బిగ్ అలర్ట్..!!



**అమరావతి,:** శ్రీశైలం వెళ్లే భక్తులకు పోలీసులు కీలక సూచన చేసారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో, రోడ్డు మార్గంతో పాటుగా రైల్వే ట్రాక్ లు పలు చోట్ల దెబ్బ తిన్నాయి. పలు రైళ్లను రద్దు చేయటగా..మరి కొన్ని దారి మళ్లించారు. ఇదే సమయంలో కొండ ప్రాంతాల్లో నివాసాల పైన కొండ చరియలు విరిగి పడుతున్నాయి. దీంతో, శ్రీశైలం వెళ్లే భక్తుల ప్రయాణం పైన పోలీసు అధికారులు పలు సూచనలు చేసారు. కుండపోత వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ - శ్రీశైలం జాతీయ రహదారిపై పలుచోట్ల కొండ చరియలు విరిగిపడ్డాయి. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నాగర్‌కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం ఈగలపెంట పాతాళ గంగ మధ్యన సుమారు 10 కిలోమీటర్ల దూరంలో కొండ చరియలు విరిగిపడ్డాయి. బండరాళ్లు విరిగిపడుతుండటంతో శ్రీశైలం ఘాట్ రోడ్డు మార్గంలో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అక్కడ అధికారులు చర్యలు ప్రారంభించారు. దీంతో, డచరియలు విరిగిపడుతున్న నేపథ్యంలో నాగర్‌కర్నూలు ఎస్పీ గైక్వాండ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ నుంచి శ్రీశైలం వైపు వెళ్లొద్దని సూచించారు. ఘాట్ రోడ్డు మార్గంలో ఉన్న ఇబ్బందుల దృష్ట్యా శ్రీశైలం పర్యటనను విరమించుకోవాలని సూచించారు. కాగా నాగర్‌కర్నూలు జిల్లా వెల్దండ మండలం కొత్రతండా వద్ద తెలంగాణ పోలీసులు ఓ చెక్‌పోస్టును కూడా ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నుంచి వస్తున్న ప్రయాణికులను మధ్యలోనే ఆపి వెనక్కి పంపిస్తున్నారు. వర్షాలు తగ్గిన తరువాత ప్రయాణం చేసుకోవచ్చని చెబుతున్నారు.

# అంతరిక్షంలో పైపైకి...



అంతరిక్ష రంగంలో మన శాస్త్రవేత్తలు సాధిస్తున్న విజయ పరంపర వాణిజ్యపరంగా కాసుల వర్షం కురిపించటం కొత్తేం కాదు. అంతరిక్షంలో మనకన్నా చాలాముందే అనేక విజయాలు నమోదు చేసుకున్న దేశాలకు సైతం ఈ విషయంలో మన ఇస్రో సంస్థ దీటుగా నిలిచిన వైనం కూడా పాత కథే. మరోసారి దీన్ని అంతర్జాతీయ అంతరిక్ష సలహా సంస్థ నోవాస్పేస్ నివేదిక ధ్రువపరిచింది. గత పదేళ్లలో అంతరిక్ష రంగంలో భారత్ కొచ్చిన ఆదాయం 6,300 కోట్ల డాలర్లని నివేదిక తెలిపింది. అంటే మన జీడీపీ వృద్ధిలో ఇస్రో పాత్ర ఎనలేనిదన్న మాట. ఈ రంగం నానాటికీ విస్తరిస్తోంది. అవసరాలు పెరుగుతున్న కారణంగా అవకాశాలు కూడా ఊహకందని రీతిలో విస్తరిస్తున్నాయి. మన అంతరిక్ష రంగంలో ప్రత్యక్షంగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో 96,000 మంది సిబ్బంది పనిచేస్తుండగా... మొత్తంగా లక్షలాదిమంది ఉపాధి పొందుతున్నారు. రానున్న కాలంలో ప్రైవేటు రంగ పెట్టు బడులు మరింతగా పెరిగే అవకాశాలున్నాయన్న అంచనాలను గమనిస్తే మున్ముందు ఉద్యోగావ కాశాలు ఏ స్థాయిలో ఉండబోతున్నాయో ఊహించవచ్చు. అంతరిక్ష రంగంలో ప్రైవేటు పెట్టుబడు లను పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిరుడు నిర్ణయించింది. పర్యవసానంగా 2020లో 54 స్టార్టప్‌లుండగా ఇప్పుడవి 200కు చేరుకున్నాయి. మన దేశం మాత్రమే కాదు... లాభదాయకమని తేలడంతో పలు దేశాలు సైతం అంతరిక్ష రంగ పెట్టుబడులపై శ్రద్ధ పెడుతున్నాయి. ఆ రంగాన్ని విస్తరించ టానికి కృషి చేస్తున్నాయి. వచ్చే పదేళ్లలో ప్రపంచ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ 18 లక్షల కోట్ల డాలర్లకు చేరవచ్చని ఆమధ్య వరల్డ్ ఎకనామిక్ ఫోరం లెక్కేసింది. పెట్టుబడుల రీత్యా మన అంతరిక్ష రంగం ప్రస్తుతం ఎనిమిదో స్థానంలో ఉంది. అంతిమంగా అతి పెద్ద విజయం సాధించటానికి ముందు తప్పులు దొర్లటం అతి సహజమనీ, ఏ విజయానికైనా ఇలాంటి చరిత్రే ఉంటుందనీ ప్రముఖ అణు శాస్త్రవేత్త నీల్స్ బోర్ ఎప్పుడో చెప్పారు. మన అంతరిక్ష రంగం కూడా ఎన్నో ఆటుపోట్లు చవిచూసింది. 1975లో ఆర్యభట్ట ఉప గ్రహ ప్రయోగం తర్వాత మన అంతరిక్ష కార్యక్రమం పట్టాలెక్కడానికి పదేళ్లు పట్టిందంటే ఆశ్చర్యం కలుగుతుంది. ఏ సమస్య అయినా అత్యంత క్లిష్టమైనదని చెప్పడానికి రాకెట్ సైన్స్‌తో పోలుస్తుంటారు. ఒక రాకెట్ అంతరిక్షంలోకి దూసుకుపోవాలన్నా, నిర్దిష్ట కక్ష్యలో ఉపగ్రహాన్ని ఉంచాలన్నా ఎన్నో సూక్ష్మ అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. సాంకేతికంగా రాకెట్‌లోని వ్యవస్థలూ, ఉప వ్యవస్థలూ ఒకదానితో ఒకటి సమన్వయం చేసుకోవాలి. చిన్న లోపమైనా చోటుచేసుకోకూడదు. ఒక ఉపగ్రహాన్ని పంపటానికే ఇంత సంక్లిష్ట ప్రక్రియ అవసరం కాగా, ఒకేసారి బహుళ ఉపగ్రహాలను ప్రయోగించటం అంటే మాటలు కాదు. ఇస్రో ఇలాంటి విన్యాసాలను అవలీలగా పూర్తి చేయగలిగిందంటే దాని వెనకున్న దశాబ్దాల కృషి సామాన్యమైనది కాదు. పైగా అగ్రరాజ్యాలు ఉపగ్రహాలనుపంపటానికి వసూలు చేసే సొమ్ముతో పోలిస్తే ఇస్రో ధర ఎంతో చవక. అందువల్లే అనేక దేశాలు తమ ఉపగ్రహాల ప్రయోగానికి ఇస్రోను ఎన్నుకుంటున్నాయి. వేరే అంతరిక్ష ప్రయోగ సంస్థలతో పోలిస్తే ఇస్రో చేసే వ్యయం అతి తక్కువ. మన దేశం గత దశాబ్దంలో 1,300 కోట్ల డాలర్లు వ్యయం చేయగా 6,300 కోట్ల డాలర్ల ఆదాయం రావటం ఇందుకే. 2014లో ఈ ఆదాయం కేవలం 3,800 కోట్ల డాలర్లని గుర్తుపెట్టుకుంటే మనవాళ్లు సాధించిన ఘనతేమిటో అర్థమవుతుంది. అంతరిక్ష పరిజ్ఞానం మన నిత్య జీవితంతో అనేక రకాలుగా పెనవేసుకుపోయింది. టెలికాంరంగం ప్రస్తుతం 6జీ వైపుగా అడుగులేస్తున్నదంటే అది మన ఉపగ్రహాల సమర్థత వల్లనే. రిసోర్స్ శాట్, కార్టోశాట్ వంటివి పంట భూమి స్వభావం, మట్టిలో తేమ శాతం, పంటల తీరుతెన్నులు తది తర అంశాల్లో ఎప్పటికప్పుడు రైతుకు అవసరమైన సమాచారాన్ని అందిస్తున్నాయి. వారు తగిన ప్రణాళికలు రూపొందించుకునేందుకు, సరైన నిర్ణయాలు తీసుకునేందుకు తోడ్పడి సాగు దిగుబడిని పెంచటానికి దోహదం చేస్తున్నాయి. ప్రకృతి వైపరీత్యాల సమయంలో అప్రమత్తం చేయటానికి, ఏదైనా అనుకోని దుర్ఘటన సంభవిస్తే తక్షణం సహాయ సిబ్బంది రంగంలోకి దిగటానికి ఉపగ్రహాలు సమాచారమిస్తున్నాయి. నిత్యం దేశంలో 8 లక్షలమంది మత్స్యకారులు ఈ ఉపగ్రహాలు అందించే సమాచారంతో లబ్ధి పొందుతున్నారు. పట్టణప్రాంత ప్రణాళికలకూ, మౌలిక సదుపాయాల పర్య వేక్షణకూ ఇస్రో పంపిన ఉపగ్రహాల సమాచారం ఉపయోగపడుతోంది. ఇస్రో అంతరిక్ష రంగ కార్య కలాపాలను రానున్నకాలంలో మరింత విస్తృతం చేయదల్చుకుంది. ప్రపంచ అంతరిక్ష రంగ ఆర్థిక వ్యవస్థలో ఇస్రో వాటా ప్రస్తుతం 2 శాతం. దీన్ని 2034 నాటికి 10 శాతానికి పెంచాలన్నది ఇస్రో లక్ష్యం. అంతరిక్ష సాంకేతికతల్లో స్వావలంబన సాధించే దిశగా ఇప్పటికే అనేక చర్యలకు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం ఉపగ్రహాలకు అవసరమైన హార్డ్‌వేర్ కోసం విదేశాలపై ఆధారపడవలసి వస్తున్నది. ఆ విషయంలో సాగుతున్న పరిశోధన, అభివృద్ధి పర్యవసానంగా ఇప్పటికే ఎన్నో కొత్త సాంకేతికతలు అందుబాటులోకొచ్చాయి. అయితే అంతరిక్షంలో ఆధిపత్యాన్ని సాధించి అందరినీ శాసించేందుకు ఇప్పటికే అమెరికా తన ప్రయత్నాలు తాను చేస్తోంది. తనకు అనుకూలంగా అంతర్జాతీయ అంతరిక్ష న్యాయనిబంధనలు రూపొందేలా పావులు కదుపుతోంది. కనుక మనం అప్రమత్తంగా ఉండటం, అందుకు తగిన వ్యూహ రచన చేయటం ముఖ్యం. ఇస్రో ఏర్పడిన ఈ అర్థ శతాబ్దపు కాలంలో ఆ సంస్థ చేసిన కృషి అసాధా రణమైనదీ, అనుపమానమైనదీ. దాన్ని మరింత విస్తృతపరుచుకుంటేనే గగనవీధుల్లో విజయపరంపర నిరంతరం సాగుతుంది.


# ఆధ్యాత్మిక సిరి.. స్వర్ణగిరి!

### ఆకట్టుకుంటున్న శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలో మరికొన్ని పుణ్య క్షేత్రాలు అందుబాటులో రైలు, రోడ్డు మార్గాలు

యాదాద్రి:హైదరాబాద్ తూర్పున టెంపుల్ టూరిజానికి రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. ఇష్టదైవాన్ని దర్శించుకోవడానికి భక్తులు పోటెత్తుతున్నారు. ఇటీవల భువనగిరి పట్టణ శివారులో నిర్మించిన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ఆధ్యాత్మిక భక్తులను అమితంగా ఆకట్టుకుంటోంది. నిత్యం వేల సంఖ్యలో సందర్శకులు, యాత్రికులు క్యూ కడుతున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఈ ఆలయాన్ని తీర్చిదిద్దడం విశేషం. దీంతో పాటు దేవాలయం పరిసర ప్రాంతాల్లో అనేక ఇతర ఆధ్యాత్మిక మందిరాలు సైతం విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.. భువనగిరిలోని స్వర్ణగిరితోపాటు కొలనుపాకలో వెలసిన జైన మందిరం, జగద్గురు రేణుకాచార్యులు ఉద్భవించిన చండికాండ సహిత సోమేశ్వరాలయాలకు సైతం భక్తుల తాకిడి కనిపిస్తోంది. యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఇదే ప్రాంతంలో ఉండనే ఉంది. ఒక్క రోజులో దేవాలయాలన్నీ చుట్టి రావచ్చు. వారాంతం, సెలవు రోజుల్లో ఆధ్యాత్మిక పర్యాటకుల తాకిడి మరింత పెరుగుతోంది.

భక్తులతో కిటకిట..

స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం, యాదగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, ఈ పరిసర ప్రాంతాల్లో ఉన్న ఆలయాలకు గడిచిన నాలుగు నెలలుగా భక్తుల సంఖ్య భారీగా పెరిగింది. నిత్యం భక్తులతో కిటకిటలాడే యాదగిరిగుట్టకు రోజుకు సుమారు 40 వేల మంది భక్తులు సందర్శించుకుంటుండగా, తాజాగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వరాలయంలోనూ సుమారు 25 వేల మంది భక్తులు వస్తున్నారని అంచనా వేస్తున్నారు. వారాంతం, సెలవు రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరుగుతుంది. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం తిరుపతి వేంకటేశ్వరస్వామి ఆలయ నమూనాను పోలి ఉండటంతో అందరినీ ఆకట్టుకుంటోంది. దీంతో హైదరాబాద్, తెలంగాణ ప్రాంతాలకు చెందినవారే కాకుండా ఆంధ్రప్రదేశ్ నుంచి సైతం భక్తులు దేవాలయాలను దర్శించుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయం తెలియనివారుండరు. తాజాగా స్వర్ణగిరి ఆదే స్థాయిలో గుర్తింపు పొందుతోంది. వరంగల్ జాతీయ రహదారికి ఆనుకుని ఆలయాలు రూపుదిద్దుకోవడం, బస్సు, రైళ్ల సదుపాయాలూ ఉండటంతో ప్రయాణం మరింత సులభంగా మారుతోంది. అదే సమయంలో విశాలమైన రహదారి సదుపాయాలు ఉన్నాయి. దీంతో సొంత వాహనాల్లోనూ పెద్ద సంఖ్యలోనే వస్తున్నారు.



స్వర్ణగిరి ఆలయంలో భక్తులకు మధ్యాహ్నం అన్న ప్రసాదాలు అందిస్తున్నారు.

ప్రయాణం ఇలా..

హైదరాబాద్ నుంచి సుమారు 55 కిలోమీటర్ల దూరంలో స్వర్ణగిరి దేవాలయం ఉంది. ఈ ఆలయానికి సమీపంలోనే యాదగిరిగుట్ట, కొలనుపాక ఆలయాలు ఉన్నాయి. ఈ ఆలయాలకు వెళ్లేందుకు వరంగల్ జాతీయ రహదారి ఉపయోగకరంగా ఉంటుంది. నిత్యం వేలాదిగా బస్సులు, కార్లు, ఇతర రవాణా వాహనాలు ఆ మార్గంలో నడుస్తున్నాయి. ఉప్పల్లో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ ఆర్టీసీ బస్సులను నడిపిస్తుంది. కొలనుపాక వెళ్లాలనుకునే జైన భక్తులు ఆలేరు నుంచి ఆరు కిలోమీటర్లు వెళ్లాలి. సికింద్రాబాద్ నుంచి ఖాజీపేట మార్గంలో వెళ్లే కృష్ణా, గోల్కొండ, భాగ్యనగర్, కాకతీయ, పుష్పుల్, ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు భువనగిరి, యాదాద్రి, ఆలేరు రైల్వే స్టేషన్లలో ఆగుతాయి. అక్కడి నుంచి ఆటో, బస్సులో వెళ్లవచ్చు.

మరికొన్ని దర్శనీయ ప్రాంతాలు..

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, స్వర్ణగిరి ఆలయంతో పాటు తెలంగాణలో పేరొందిన పది దేవాలయాలు ఉన్నాయి.. ఆ వివరాలు...


- అలంపూర్ జోగులాంబ దేవాలయం
- బాసర జ్ఞాన సరస్వతి దేవాలయం
- వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవాలయం
- కొండగట్టు వీరాంజనేయస్వామి దేవాలయం
- యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయం
- చిలుకూరు బాలాజీ దేవాలయం
- ఖర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం
- ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం

తిరుపతి ఫీల్ ఉంది..

కుటుంబ సభ్యులతో కలసి స్వర్ణగిరి, యాదగిరి గుట్ట, ఆ చుట్టూ ఉన్న టెంపుల్స్ వెళ్లాము. స్వర్ణగిరి కొత్తగా కడుతున్నారు. అక్కడికి వెళ్లగానే తిరుపతి ఫీల్ ఉంటది. యాదగిరి గుట్ట కొత్తగా కట్టిన తరువాత తప్పనిసరిగా ప్రతిఒక్కరూ చూడాలి. ఒక్క రోజులో దేవాలయాలన్నీ దర్శనం చేసుకుని సాయంత్రం ఇంటికి వచ్చేశాం. ఆధ్యాత్మిక టూర్ ప్లాన్ చేసుకున్నవారికి ఇది బాగుంది.

# నైపుణ్యానికి నెలవుకానున్న తెలంగాణ

తెలంగాణ శాసనసభలో 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ ఆఫ్ తెలంగాణ' బిల్లును ఆమోదించి, దానికి ప్రఖ్యాత వాణిజ్యవేత్త ఆనంద్ మహీంద్రాను చైర్మన్‌గా నియమించి మన రాష్ట్ర యువత భవిష్యత్తుకు సుస్థిరమైన రూట్ మ్యాపుని నిర్దేశించింది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం. వేల కోట్ల విలువైన ముచ్చర్లలో 50 ఎకరాల సువిశాల ప్రాంగణంలో భూమి పూజ నిర్వహించుకుని, ఇదే ఏడాది ఆరు కోర్సులు ప్రారంభించుకున్న ఈ స్కిల్ యూనివర్సిటీ ద్వారా ప్రతీ రంగం కొత్త సాంకేతికతో సరికొత్త పుంతలు తొక్కుతుంది. స్కిల్ యూనివర్శిటీ బిల్లును ప్రవేశపెడుతూ అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రులు ప్రస్తావించినట్టుగా- ఇటు ఉద్యోగాలు ఇచ్చే ఇండస్ట్రీలకు, అటు చదువులు నేర్పే విద్యాలయాలకు ఉన్న అంతరం తొలగిపోవాలి. డిగ్రీల కోసం వర్సిటీలు కాదు, అవి ఉద్యోగ కల్పనకు కేంద్రాలు కావాలి. ఈ దిశగానే మన అసెంబ్లీ ఆమోదించిన 'యంగ్ ఇండియా సిల్క్ యూనివర్సిటీ ఆఫ్ తెలంగాణ' కృషి చేస్తుందనే ప్రగాఢ విశ్వాసాన్ని తెలంగాణ యువతలో కల్పిస్తున్నది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. మహాత్మాగాంధీ నడిపిన 'యంగ్ ఇండియా' పత్రికే స్ఫూర్తిగా స్కిల్ యూనివర్శిటీ పేరును పెట్టడం ఆ స్ఫూర్తిని మనలో రగిలిస్తుందనేది అక్షర సత్యం. అసలు కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల, బడుగు బలహీనవర్గాల పక్షపాతి అన్న సత్యాలను నాటి జవహర్‌లాల్ నెహ్రూ మొదలు నేటి తెలంగాణ ప్రభుత్వం వరకూ నిరూపిస్తూనే ఉంది. మనతో పాటే స్వాతంత్ర్యం పొందిన దేశాలు సామాజికం, ఆర్థికం అనే తేడా లేకుండా అన్నింట్లో వెనుకబడుతుంటే ఈ సువిశాల భారతదేశం మాత్రం తనదైన రీతిలో ముందుకు వెళ్లడం వెనుకాల ఉన్నది నాటి బలమైన పునాదులే! నాడు పంచవర్ష ప్రణాళికలు తీసుకువచ్చి వ్యవసాయం, విద్యకు ఎంతో ప్రాధాన్యతను ఇచ్చారు. రెసిడెన్షియల్ స్కూల్స్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఇందిరాగాంధీ చదువుకునే విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ ఇచ్చి ప్రోత్సహించారు. రాజీవ్‌గాంధీ దేశానికి సాంకేతికను అందుబాటులోకి తీసుకొచ్చి ప్రపంచంతో పోటీపడే అవకాశాల్ని మన యువతకు అందించారు. హైదరాబాద్‌లో ఐటీ రంగ అభివృద్ధికి సైతం పునాదులు వేసింది ఆనాడు రాజీవ్‌గాంధీ హయాంలోని ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వమనేది ఈ సందర్భంగా మరోసారి గుర్తుచేసుకోవాలి.




ఆ స్ఫూర్తితోనే నేడు రేవంత్‌రెడ్డి ప్రజా ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేయడం, అందులో ఉద్యోగాలు కల్పిస్తున్న ఇండస్ట్రీలను భాగస్వామ్యం చేయడం, నేటి కాలానికి ఏం కావాలో అందించడం మరింత సంతోషాన్ని కలిగిస్తుంది. ఈ ఒరవడి చూస్తుంటే ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక సమాజంలో కనిపిస్తున్న స్పష్టమైన మార్పు ఏమిటో మరోసారి మనకు అవగతమౌతుంది, గతంలో కొద్దిమంది కోసం యూనివర్సిటీలు ధారాదత్తం చేసిన మాదిరిగా కాకుండా పీపీపీ మోడ్‌లో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ యూనివర్శిటీ ఏర్పాటు, అన్ని ప్రభుత్వ యూనివర్సిటీల మాదిరిగా ఇందులోనూ రిజర్వేషన్ల అమలు, ఫీజులు సైతం సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా నిర్ణయించడం, ముఖ్యంగా ఫీజు రియింబర్స్‌మెంట్‌తో పాటు, ఇండస్ట్రీ నుంచి పారితోషికం రూపంలో విద్యార్థులకు స్కాలర్షిప్‌లు అందజేయడం, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం కింద కవర్ కాని వారికి ఫీజు తగ్గించే అంశాన్ని సైతం ప్రభుత్వం పరిశీలించడం గొప్ప నిర్ణయం. యంగ్ ఇండియా యూనివర్సిటీలో 17 కోర్సులను నిర్వహిస్తామని ప్రభుత్వం పేర్కొంది. బిల్డింగులు కట్టడం కోసమనో, మౌలిక వసతులు సమకూర్చడానికనో ఏళ్లకు ఏళ్లు వృథా చేయకుండా ఈ విద్యా సంవత్సరం నుంచే ఆనంద్ మహీంద్రాను చైర్మన్‌గా ఒప్పించి, 2000 మందికి ఈకామర్స్ లాజిస్టిక్, బిఎఫ్ఎస్ఐ, కన్స్ట్రక్షన్, ఫార్మా, రిటైల్, అనిమేషన్ వంటి ఆరు కోర్సులను తాత్కాలికంగా నిర్వహించాలని నిర్ణయించడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీలో మూడేళ్ల పైబడి డిగ్రీ, ఏడాది నుండి రెండేళ్ల కాలవ్యవధితో కూడిన డిప్లమాతో పాటు మూడు నుంచి ఆరునెలల సర్టిఫికెట్ కోర్సులను సైతం విద్యార్థి, ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా అత్యుత్తమ ఫ్యాకల్టీలతో అందజేస్తామని చెప్పడం, ఎస్బీఐ ఆధ్వర్యంలో బ్యాంకింగ్ కోర్సులకు ట్రైనింగ్, ఫార్మా విద్యార్థులకు ప్రతిష్టాత్మక రెడ్డీ ల్యాబ్స్ ద్వారా శిక్షణ ఇవ్వనుండటం, ట్రైనింగ్ తర్వాత ఆయా సంస్థల్లోనే విద్యార్థులకు ఉద్యోగాలు కల్పిస్తామనడం, ఇంకా ఫ్లిప్‌కార్ట్, జీఎంఆర్, అపోలో, హెచ్ఎస్‌బీసీ వంటి ఎన్నో ప్రపంచస్థాయి కంపెనీలతో భాగస్వామ్యాలు కుదుర్చుకొని పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్‌తో స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించే స్పష్టమైన రూట్ మ్యాప్‌తో తెలంగాణ ప్రభుత్వం సర్వసన్నద్ధం కావడం శుభపరిణామం. నాడు రాజీవ్‌గాంధీ తీసుకొచ్చిన సాంకేతిక విప్లవంతో ప్రపంచంలో ప్రతీ పదిమంది భారతీయ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లలో నలుగురు మనవారే కావడం ఇప్పటివరకూ సాధించిన ప్రగతి ఐతే, రాబోయే రోజుల్లో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ ద్వారా తెలంగాణ నుంచి వివిధ వృత్తి నిపుణులు ప్రపంచ నలుదిశల్లో అవకాశాల్ని అందిపుచ్చుకొని మన ఖ్యాతిని సుస్థిరం చేస్తారన్న నమ్మకం ఉంది.